9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

2018 పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు ఎన్.ఆర్.ఐ మిత్రులకు 'రాజధాని వార్తలు' నూతన సంవత్సర శుభాకాంక్షలు

# రాజధాని వార్తలు

Voice of Voiceless

PLCB డెవలపర్స్
రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కోసం సంప్రదించండి
76809 94755, 9676844442

అమరావతి సంపుటి : 3 సంచిక 15, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక జనవరి సోమవారం 1- ఆదివారం 7, 2018

## మానవత్వం పరిమళించాలి



కన్ను తెరిస్తే పుట్టామని కన్ను మూస్తే పోయామని అంటారు... ఈ మధ్యనున్నకాలమే జీవితం. మనం అనుభవించే ప్రతి క్షణం కొత్తదే..నిముషాలు, గంటలు, దినాలు, సంవత్సరాలు ఇవేమీ తిరిగిరానివే ...మనం బ్రతికి ఉన్న రోజులన్నీ పండుగలా జరిగిపోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఎందుకంటే జీవితం తిరిగిరానిది. ప్రతి క్షణం మనం ఆనందంగా ఉండాలంటే మన హృదయంలో మానవత్వం పరిమళించాలి. మనస్సులో మేలైన వాటిని భద్రపరుచుకోవాలి. అత్యాశ, అసూయ, క్రోధం, కక్ష ఇలాంటి వాటిని హృదయంలో దాచుకుని దాన్ని చెత్తడబ్బాగా మార్చకూడదు. కోరుకున్నదల్లా మనకు వచ్చేస్తే మనకు నిజంగా దాని విలువ తెలియదు. ఒక్కసారి ప్రయత్నించగానే ఏ కార్యం సఫలం కాదు. దానికోసం నిరంతరం శ్రమించాలి. మనం ఛాలెంజ్‌లను స్వీకరించినప్పుడు మాత్రమే ఎదగగలమని గుర్తుంచుకోవాలి. ఆత్మవిశ్వాసం విజయాన్ని సాధించలేకపోవచ్చు కాని విజయపథంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించే శక్తి నిస్తుంది. అతినిద్ర, బద్ధకం, భయం, కోపం నిరాశావాదం ఈ ఐదు అతి చెడ్డ గుణాలు వీటిని పొరపాటున దరిచేరనీయకండి. ఉపాయాన్ని ఆలోచించే ముందు రాగల అపాయాన్ని కూడా అంచనా వేయాలి. ఈలోకంలో ఎవ్వరూ శత్రువుగాగాని, మిత్రుడుగా గాని పుట్టరు. అయితే మన ప్రవర్తన, నడత ఎదుటివారిని శత్రువుగానో, మిత్రుడిగానో మారుస్తుందన్న సత్యం మరువరాదు. కాళ్లు తడవకుండా కడలిని దాటిన మహామేధావైనా కళ్లుతడవకుండా జీవితాన్ని దాటలేం. పశువులకు కొంత గ్రాసం, పక్షులకు కొంత ధాన్యం , సాటి మనిషికి కాస్త సాయం ఇదే మానవత్వం.

నూతన ఏడాది మీజీవితంలో సకల శుభాలు తేవాలని, మీ కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ...

మీ

హుస్సేన్ ఖాన్

# సీఆర్‌డీఏ తీరుతో రైతు ఆవేదన

**రాజధాని ప్రతినిధి, ఐనవోలు :** రాజధాని నిర్మాణంకోసం రైతులను ఒప్పించడానికి వచ్చినప్పుడు ఒకవిధంగా ఇచ్చిన తర్వాత మరొకవిధంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని అనేక మంది రైతులు ఆవేదన చెందుతున్నారు. భూసమీకరణకు భూములివ్వకముందు గ్రామకంఠం హద్దుకు 500 గజాలు వదలి పొలాలు తీసుకుంటామని, ఇళ్లజోలికి రాబోమని, రోడ్లను ఊరి బయట నుంచి వేసుకుంటామని నమ్మబలికిన అధికారులు ఎస్సీ కాలనీల్లో రోడ్లువేసేందుకు మార్కింగ్ చేశారని వాపోతున్నారు. శ్మశానాన్ని తొలగించి రోడ్లు వేస్తూ 80 ఇళ్లను రోడ్లపరిధిలోకి వచ్చాయని వాటిని తొలగించాల్సిందే అని హుకుం జారీ చేశారన్నారు.



వలపర్ల మనోహరం

భూసమీకరణం కోసం సీఆర్‌డీఏ అధికారులు, ఐనవోలు డిప్యూటీ తాహసీల్థారు ఏసురత్నం గ్రామకంఠానికి తాకి ఉన్న 1.531/2 సెంట్ల భూమిని ఐనవోలుకు చెందిన వలపర్ల మనోహరం అనే చిన్న రైతునుంచి తీసుకున్నారు. అయితే ఈ భూమిలో 20 సెంట్లు బ్యాంకులో తనఖా పెట్టి నందున అది మినహాయించి మిగతాది తీసుకోవాలని అధికారులను కోరినప్పుడు అందుకు వారు సమ్మతించారు. నందున తగ్గట్టుగానే అధికారులు ఫారం 9.7లో 20 సెంట్లు మినహాయించామని కూడా రాశారు.



అయితే ఇప్పుడు మాత్రం కేవలం 10 సెంట్లు మాత్రమే ఇస్తామంటున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థలానికి పడమర ఎస్.సి. కాలనీ, తూర్పున రాసూరి వారి చేను, దక్షిణం ఎస్.సి. కాలనీ, ఉత్తరం కట్టిపోగు తాతబ్బాయి ఉన్నాయన్నారు.

మరొక చోట ఆయనకున్న 86 సెంట్లు కూడా భూసమీకరణకు ఇచ్చామని, ఏడాది నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోందని వాపోతున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన వేడుకుంటున్నాడు.

2018 సంవత్సర శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
(రిజిష్టర్ నెం.AMC/KNA/DCO/2016/122, తేది :20-09-2016)
ఫోన్ : 0866-2452129,
email : housing.emp@gmail.com
డోర్ నెం.54-16-3/3, ప్లాట్ నెం.48, రోడ్డు నెం.3, లయోలా గార్డెన్స్,లయోలా కాలేజి ఎదురు. విజయవాడ- 520 008. కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

ముస్లిం సోదరులకు విజ్ఞప్తి
వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం.
వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న సమాచారాన్ని మాతో షేర్ చేయండి
wakfsoldiers@gmail.com
76809 94755

ఇ-బస్ ఐరావతమేనా! 2లో
బ్యాంకులు ఖాళీ 3లో
శాంతి మార్గధారి క్రీస్తు 4లో

నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018 HAPPY NEW YEAR!
మల్లెల శ్రీనాథ్ చౌదరి బి.ఎ
మాజీ సర్పంచ్, రాయపూడి (అమరావతి)
(మాజీ తాడికొండ సమితి అధ్యక్షుడు)




## అమరావతిలో విట్ సామాజిక కార్యక్రమాలు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** దేశవిదేశాల్లో ప్రఖ్యాతి గాంచిన విట్ విద్యాసంస్థను నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో గత విద్యాసంవత్సరంలో ఏర్పాటు చేశారు. 200 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ విద్యాలయంలో 24 రాష్ట్రాల నుంచి 630 మంది వీఐటీఈఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికై విద్యార్జన చేస్తున్నారన్నారు. విట్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రస్తుతం ఎలక్ట్రానిక్, మెకానికల్, కంప్యూటర్‌ల లోని మూడు బ్రాంచిల్లో విద్యార్థులు చదువుతున్నారు. విద్యతోపాటు సామాజిక సేవలో ముందుండే విట్, తుళ్లూరు బాపూజీ పాఠశాలకు 20 బెంచీలు, రాయపూడి ఉర్దూ పాఠశాలకు 10, ప్రైమరీ పాఠశాలకు 30, ఐనవోలు ఎంపీఈస్ స్కూలుకు 20, శాఖమూరు ఎంపీఎస్‌కు 20 బల్లలు మొత్తం 100 బల్లలను అందించారు.



ఎల్ మురళీకృష్ణ

అంతేకాకుండా ఐనవోలు జెడ్‌పీస్కూలుకు ల్యాబ్ ఏర్పాటు, శాఖమూరు, రాయపూడి, మందడం పాఠశాలలకు రంగులు వేయించడంతోపాటు ఒక్కొక్క కంప్యూటర్ చొప్పున 5 కంప్యూటర్లను కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అందచేశామని పీఆర్వో మురళి తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు రూ.10 లక్షలు ఖర్చుచేశామన్నారు. కళాశాలలో బీటెక్ చదివే విద్యార్థులకు రెండేళ్లుపాటు రోచెస్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో చదివే వెలుసుబాటు కల్పించామన్నారు. ఇంటర్ తర్వాత ప్రవేశ పరీక్షలేకుండా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ కోర్సులో విద్యార్థులు ప్రవేశం పొందవచ్చన్నారు.

రౌడీ రాజకీయాలపై

## ఉక్కుపాదం మోపాలి

- ఇసుక మట్టి తిని ఎన్.టి.ఆర్. పేరుతో నీళ్ళు త్రాగేస్తున్నారు.
- జగన్ నిర్ణయం తరువాతే భవిష్యత్ కార్యక్రమము
- ప్రజానేత ఫైర్ బ్రాండ్ డా॥ గౌతంరెడ్డితో ముఖాముఖి

**కార్పొరేటర్‌గా విజయవాడ ప్రజలకు సుపరిచితులైన వ్యక్తి డాక్టర్. గౌతం రెడ్డి. అవినీతిపై గణాంకాలతో సహా అధికార సభ్యులపై ప్రశ్నల వర్షం కురిపించి ఉక్కిరిబిక్కిరి చేసి రాజకీయాల్లో తనదైన ముద్రవేసారు. వైసీపీ (బహిష్కృత) నేత గౌతంరెడ్డి గత ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూసినప్పటికీ ప్రజాసమస్యలపై పోరాట చేస్తూనే ఉన్నారు. కులతత్వం, రౌడీయిజాలపై ఉక్కుపాదం మోపాలని ఆయన కోరుతున్నారు. సమకాలీన రాజకీయ పరిస్థితులు, పార్టీలో ఆయన భవితవ్యంపై రాజధాని వార్తలు నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూ ...**



**ప్రశ్న : మీ రాజకీయ ప్రస్తానం ఎలా ఉంది?**

**జవాబు :** విద్యార్థిగా ఉన్నప్పుడే వామపక్ష భావాలకు ఆకర్షితుడనయ్యాను అప్పటి నుంచి ఆయా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాను. దివంగత నాయకుడు , మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ పరిపాలనా దక్షత,నిజాయితీ నచ్చి ఈ పార్టీలో చేరాను.

**రాజకీయ విలువలు ప్రజలు ఆశించినట్లుగా లేనంటున్నారు. మీ అనుభవంలో గమనించిన మార్పులు ఏమిటి?**

**జవాబు :** భారత దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కులం, మతం రాజ్యం ఏలుతున్నాయి. రౌడీయిజం పెచ్చు పెరిగి పోయింది. అధికార దాహంతో మందిమాగాదులను అడ్డు పెట్టుకుని అధికార పార్టీ చలాయిస్తోంది.దాన్లో భాగంగానే ఇసుక నమిలేస్తున్నారు, మట్టితినేస్తున్నారు. ఎన్.టి.ఆర్. నీళ్లని తాగేస్తున్నారు. మంత్రులకు సైతం రోజుకు కోటి రూపాయలు లంచాలుగా తీసుకుంటున్నారని చెప్పినా పట్టించుకునే నాధుడే లేడు. దీనికి తోడు పేద మధ్యతరగతి ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే వారిని భూదందాతో గందరగోళం పెడుతూ కంప్యూటర్‌లో సౌధాలు చూపించి భూములు లాక్కుంటున్నారు.ఇవ్వనివారి దగ్గర నుంచి దౌర్జన్యంగా లాక్కుంటున్నారు. ఇవ్వకుండా వ్యవసాయం చేసుకునే వాళ్ల భూమిని దున్నేసి సారీ అనే చెప్పే అధికార గణం తయారైంది. ఈక్రమంలో అధికార ఎమ్మెల్యేలు కోట్లకు పడగలెత్తారు.

**రాజకీయ అవినీతిని చట్టపరంగా ఎదుర్కొనే అవకాశాలు ఏమైనా చేపట్టారా ?**

**జవాబు :** అన్ని రకాల రాజకీయ అవినీతికి సంబంధించి చట్టాలు ఉన్నా, అమలులో లోపాలున్నాయి. రాజకీయ నాయకుల మీద ఏ రకమైన అవినీతి కేసులున్నా ఫాస్ట్‌ట్యాక్ కోర్టులు పెట్టి చర్యలు తీసుకుంటామంటున్నారు. అదే పద్ధతిలో ఓటుకు నోటు కేసు విచారిస్తే బాగుంటుంది.

**నూతన ఏడాదిలో మీరు బీజేపీలో చేరుతున్నారని వార్తలు వస్తున్నాయి దీనిపై మీ స్పందన ?**

**జవాబు :** ఇవాల్టి వరకు నేను అనుకోలేదు. అంత అవసరంగా రాలేదు. నా సస్పెన్షన్‌పై జగన్ మోహన్ రెడ్డి అభిప్రాయం పూర్తిగా విన్న తరువాత ఏం చేయాలో నేను నిర్ణయం తీసుకుంటాను. రాజకీయాల్లో మాత్రం ఉంటాను. వామ పక్షాల నుంచి రాజశేఖరరెడ్డి విధానాల వల్ల ఆకర్షితుడివై బయటకు వచ్చాను. 1975 సంవత్సరం నుంచి ఈ రోజు వరకు రౌడీయిజంపై

- మిగతా 3 లో

2018 సంవత్సర శుభాకాంక్షలు
జె.మనోజ్ కుమార్ సెల్ : 9640811333
సాయి గణేష్ ట్రేడర్స్
Zuari Cement Italcementi Group
ashirvad PIPES
KCP CEMENT
asianpaints
Jal Joy of India
SAI GANESH TRADERS
అడ్రస్సు : యన్.టి.ఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, వెలగపూడి,గుంటూరు జిల్లా, (అమరావతి సచివాలయ ప్రాంతం)-522503.
E mail : sgtvelagapudi@gmail.com

రాజధాని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018
వలపర్ల జ్ఞానానంద్
గ్రామ సర్పంచ్
ఐనవోలు

WISH YOU HAPPY NEW YEAR
2018 SOUTHERN GRAND HOTELS 2018
Banquet @ 27999/-
Package Inclusions
100 మందికి రుచికరమైన శాఖాహార భోజనం
1 Free Room | Recorded Music | Decoration
Welcome Drink | Welcome Banner | RO water
Couple Chair | 1 Laminated Family Photo | 18% GST
*PRICE MAY CHANGE PERIODICALLY
For Deatails Contact : 96036 96030/ 96036 96031
Opp.Registrar's Office, Gandhi Nagar, Vijayawada
★ Ragi Dosa
★ Palak Dosa
★ Mysore Masala Dosa etc...
ARYA BHAVAN VEGETARIAN RESTAURANT
ARYA BHAVAN at HOTEL SOUTHERN GRAND

## తక్కువ ఆపరేటింగ్ సిస్టమ్ ఫోన్లకు నిలిచిపోనున్న వాట్సాప్ సేవలు

**న్యూయార్క్ :** స్మార్ట్‌ఫోన్ వినియోగిస్తున్న వారందరికీ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయనక్కర్లేదు. అయితే, కొందరు స్మార్ట్‌ఫోన్ వినియోగ దారులు మాత్రం 2017 సంవత్సరంతో పాటు, తమ వాట్సాప్‌నకు వీడ్కోలు పలకక తప్పదు. బ్లాక్‌బెర్రీ ఆపరేటింగ్ సిస్టమ్, బ్లాక్‌బెర్రీ 10, విండోస్ 8.0 అంతకన్నా తక్కువ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసే ఫోన్లలో డిసెంబరు 31 తర్వాత వాట్సాప్ పనిచేయదు. ఈ ఓఎస్‌లతో పనిచేసే ఫోన్లలో వాట్సాప్ సేవలు నిలిచిపోతాయని సంస్థ పేర్కొంది. ఈ రెండు ఓఎస్‌లకు ఈ ఏడాది జూన్‌తోనే సేవలు నిలిచిపోవాల్సి ఉండగా, వాట్సాప్ దాన్ని డిసెంబరు 31 2017 వరకూ పొడిగించింది. మరోవైపు నోకియా ఎస్40 ఫ్లాట్ ఫాంపై నడిచే మొబైల్ ఫోన్లకు 2018 డిసెంబరు 31 వరకూ వాట్సాప్ సేవలు లభిస్తాయి. ఇక ఆండ్రాయిడ్ 2.3.7 అంతకన్నా పాత (జింజర్‌బ్రెడ్) ఓఎస్‌లతో నడిచే ఫోన్లతో వినియోగదారులు 2020 ఫిబ్రవరి 1 వరకూ వాట్సాప్‌ను వినియోగించుకోవచ్చు. 2017 జూన్ 30తో సింబియన్ ఎస్60 మొబైళ్లలో వాట్సాప్ సేవలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే.

## 8 నుంచి వీఎంసీ ఆడిట్

**రాజధాని ప్రతినిధి విజయవాడ :** 2016-17 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్‌ను జనవరి 8వ తేదీ నుంచి ప్రారంభిస్తామని ఆడిట్ అధికారులు తెలిపారు. బుధవారం నగర మేయర్ కోనేరు శ్రీధర్ నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2018 ఫిబ్రవరి నుంచి రెవిన్యూ కలెక్షన్లు ప్రారంభిస్తామని సాధ్యమైనంత త్వరిత గతిన పూర్తి చేసి కలెక్షన్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలన్నారు. ఆడిట్‌ను ముందు నగర పాలక సంస్థలోని వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఆడిట్ సక్రమంగా పూర్తి చేస్తే మంచి ఫలితాలు రాబట్టవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆడిషనల్ కమిషనర్ డి.చంద్రశేఖర్, అడిషనల్ కమిషనర్ నరసింహమూర్తి, స్టేట్ ఆడిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2 నుంచి జన్మభూమి కార్యక్రమాలు

**రాజధాని ప్రతినిధి, తుళ్లూరు (మండలం) :** నూతనసంవత్సరంలో ఐదోవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే ఈమేరకు జనవరి 2 నుంచి 11వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒకప్రకటనలో తెలిపారు.గతంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని సమస్యలనుపరిష్కరించటం ఇంకా సమస్యలు ఏవైన ఉంటే ఈ కార్యక్రమాలలో దరఖాస్తులు తీసుకుంటారు. తహసీల్దార్ ,ఎంపీడీవో బృందాలు మండలంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించనున్నాయి. జనవరి1నవెంకటపాలెం,మందడం,3న ఐనవోలు మల్కాపురం, 4న వెలగపూడి, శాఖమూరు,5న రాయపూడి,ఉద్దండ్రాయునిపాలెం, 6న బోరుపాలెం, హరిశ్చంద్రపురం, 8న పెదపరిమి, నెక్కల్లు 9న లింగాయపాలెం, దొండపాడు, 10న అనంతవరం, వడ్డమాను, 11న తుళ్ళూరు, నేలపాడు, గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు ఉంటాయని ఎంపీడీవో మోహన్‌రావు ఒకప్రకటనలో తెలిపారు.

## చదువుకు అందరూ అర్హులే

**రాజధాని ప్రతినిధి, తాళ్ళాయపాలెం (తుళ్ళూరు) :** చదివేందుకు పేద, ధనిక అనే భేదం లేదని, ప్రతి కుటుంబంలోని పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉన్నతస్థితికి చేరుకోవాలని మంగళగిరి గుడ్‌షెపర్డ్స్ సంస్థ ప్రతినిధి సిస్టర్ రాణి తెలిపారు. తుళ్ళూరు మండలం తాళ్ళాయ పాలెంలో మహిళలు, కూలీలకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలపై, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎలా పొందాలో తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సిస్టర్ రాణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో పనులు లేకుండా పోయాయని, చాలీచాలని ఆదాయం కుటుంబాన్ని ముందుకు సాగన్వివడంలేదనే నిరాశ నుంచి బయటపడాలని కోరారు. అవగాహన సదస్సులో వివాద పరిష్కారం-శాంతిభద్రత అంశంపై మహిళలకు వివరించారు. కార్యక్రమంలో గుడ్‌షెపర్డ్స్ సంస్థ కోఆర్డినేటర్ అత్తోట పోతురాజు, పుష్పాంజలి పాల్గొన్నారు.

## సచివాలయ గ్రీనరీకి రక్షణ కరువు

**పశువుల స్వైర విహారం**

**రాజధాని ప్రతినిధి, తుళ్ళూరు :** వెలగపూడిలోని సచివాలయానికి వెళ్ళే రహదారులకు ఇరుపక్కల పచ్చనిచెట్టు, లాన్ రంగురంగుల పూలమొక్కలు, విడుద్ధీపాలతో అందంగా తీర్చిదిద్దారు. మాల్కాపురంమలుపు దగ్గరనుంచి సచివాలయం వరకు పచ్చదనం పరుచుకున్నట్లుంటుంది. కానీ గ్రీనరీని సంరక్షించుకోవాలన్న చిత్తశుద్ధి కానరావడంలేదు. పొలాల్లో సంచరిస్తున్న పశువులు రోడ్డుపక్కనున్న పూలమొక్కల మధ్య తిరుగుతూ కనిపించడంతో సచివాలయ ఉద్యోగులు, సందర్శకులు అవాక్కవుతున్నారు. రోడ్డుకు ఇరుపక్కలా ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడం వల్ల గేదెల జొరబడుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, పలుశాఖల ఉన్నతాదికారులు నిత్యం రాకపోకలు సాగించే సచివాలయం మార్గంలోనే మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం వీడాలని , ఉద్యోగులు స్థానికులు కోరుతున్నారు.

## రాష్ట్రాలకు రూ.24.500 కోట్ల జీఎస్టీ పరిహారం

**న్యూఢిల్లీ :** వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) అమలు తర్వాత జూలై-అక్టోబర్ మధ్య కాలంలో రాష్ట్రాలకు రూ.24,500 కోట్ల ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో ఆ మొత్తాన్ని పరిహారం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. నవంబరు 30న రాష్ట్రాలకు జీఎస్‌టీ పరిహారం విడుదల వివరాలు ప్రకారం, కర్ణాటక రాష్ట్రం కేంద్రం నుంచి రూ.3,271 కోట్ల అత్యధిక పరిహారాన్ని పొందింది గుజరాత్ (రూ.2,282 కోట్లు), పంజాబ్ (రూ.2,098 కోట్లు) గా తర్వాత స్థానాల్లో ఉన్నట్లు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శివ ప్రతాప్ శుక్లా లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. జీఎస్‌టీ కింద లగ్జరీ, అయోగ్య వస్తువులపై 28 శాతం అత్యధిక పన్ను రేటు విధించడంతో రాష్ట్రాలు భారీగా ఆదాయాన్ని నష్టపోయాయి. కాగా అటువంటి వస్తువులపై జీఎస్‌టీకి ముందు ఉన్న రేటును కొనసాగించాల్సి ఉన్నందున జీఎస్‌టీ ముందు, జీఎస్‌టీ అమలు తర్వాత ఆ వస్తువులపై పన్ను రేటులో తేడా ఉండదు' అని శుక్లా పేర్కొన్నారు. ఇదిలాఉండగా రాజస్థాన్(రూ.1,911 కోట్లు), బీహార్ (రూ.1,746), ఉత్తర ప్రదేశ్ (రూ.1,520), పశ్చిమ బెంగాల్ (రూ.1,008 కోట్లు), ఒడిశా (రూ.1,020 కోట్లు)తో సహా ఇతర రాష్ట్రాలు భారీ పరిహారాన్ని కోరుతున్నాయి. మరొక ప్రశ్నకు సమాధానంగా శుక్లా మాట్లాడుతూ వినియోగదారులకు వస్తువుల తగ్గింపు ప్రయోజనాలను అందించడం లేదంటూ డిసెంబరు 26 వరకు జీఎస్‌టీ మండలికి 169 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

# ఇ-బస్ ఐరావతమేనా!

- ఒక్కో బస్సు ఖరీదు రూ.3 కోట్లు
- పునరాలోచనలో ఆర్టీసీ యాజమాన్యం




**రాజధాని ప్రతినిధి, అమరావతి :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్ (ఇ-బస్)లను ప్రవేశపెట్టాలని భావించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ) పునరాలోచనలో పడింది. హైదరాబాద్‌కు చెందిన గోల్డ్‌స్టోన్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ నుంచి ఇ-బస్‌లను కొనుగోలు చేయాలని సంస్థ నిర్ణయించింది. వీటిని తిరుమల ఘాట్‌రోడ్, రాజధానిలో నడపాలని తొలుత భావించింది. అయితే వాహన ఖరీదు అధికంగా ఉండడమే కాకుండా, నిర్వహణ, టికెట్ చార్జీలు తదితర అంశాలు సంస్థను డోలాయమానంలో పడేశాయి. ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం ఈ తరహా బస్సులను కులు-మనాలి-రోహ్‌తంగ్ మధ్య నడుపుతోంది. ముంబై రోడ్డు రవాణా సంస్థ కూడా 6 ఇ-బస్‌ల తయారీకి ఆర్డర్ ఇచ్చింది. బెంగళూరు, రాజ్‌కోట్, ఛండీఘడ్, హైదరాబాద్ నగరాల్లో ఇ-బస్‌లను ప్రయోగాత్మకంగా నడిపి చూసారు. అయితే ఇ-బస్ ధరతోపాటు విడిభాగాల లభ్యత, నిర్వహణా పరమైన సమస్యలు, టికెట్ చార్జీలు వంటి అంశాలపై ఇటీవల ఉన్నతస్థాయిలో సమీక్షించి కొనుగోలు చేసే విషయాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. తిరుమలకు వచ్చే యాత్రికులు రోజురోజుకూ పెరిగిపోతుండడంతో వాహనాలు కూడా ఎక్కువై ఘాట్‌రోడ్‌తోపాటు కొండపై భాగంలో వాతావరణ కాలుష్యం దెబ్బతింటోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమల ఘాట్ రోడ్‌లో రోజుకు 15వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నట్లు అంచనా. ఈనేపథ్యంలో డీజిల్ వాహనాల స్థానంలో విద్యుత్ ఆధారిత ఇ-బస్‌లను నడిపితే ఎలా ఉంటుందనే కోణంలో సంస్థ యోచన చేసింది. అదీకాక సంస్థ ఖర్చుల్లో రెండో అతిపెద్ద ఖర్చు ఇంధనం కోసమే ఖర్చు పెడుతోంది. ప్రస్తుతం రోజుకు 6 లక్షల లీటర్ల డీజిల్‌ను సంస్థ వినియోగిస్తోంది. తద్వారా నెలకు సుమారు రూ. 115.2 కోట్లను సంస్థ వెచ్చిస్తోంది. ఈ వ్యయాన్ని తగ్గించుకోవడం కోసం ప్రత్యామ్నాయంగా ఇ-బస్‌లను ప్రవేశపెట్టాలని వచ్చిన సూచన లను సంస్థ పరిగణనలోకి తీసుకొంది. అలాగే నవ్యాంధ్ర రాజధాని అమరావతికి విజయవాడ,గుంటూరు నుంచి ప్రస్తుతం నడిచే డీజిల్ బస్సులకు బదులుగా ఇ-బస్‌లను నడపాలని ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల నేపథ్యంలో వీటిని కొనుగోలు చేయాలని సంస్థ ఎండీ, వైస్-చైర్మన్ మాలకొండయ్య భావించారు. అయితే ఒక్కో ఇ-బస్ ఖరీదు రూ. 3 కోట్ల వరకూ ఉండడంతో ఇంత ఖరీదైన వాహనాన్ని కొనుగోలు చేసిన తర్వాత ఆక్యుపెన్సీ రేటు ఎలా ఉంటుంది.. టికెట్ చార్జీలు పెంపుదల.. విద్యుత్ విని యోగం.. తదితర అంశాలపై సంస్థ నిపుణులు అధ్యయనం చేశారు ఇ-బస్‌ను 5 గంటలపాటు ఛార్జింగ్ చేస్తే సుమారు 250 కిలోమీటర్ల దూరం వరకూ ప్రయాణించగలదు. దీనిని బట్టి దూర ప్రాంతాలకు కాకుండా 100 కి.మీ. దూరంలోపు గల నగరాల మధ్య మాత్రమే నడపాల్సి ఉంటుందని వారు తేల్చారు. ప్రస్తుతం సంస్థ 2015లో మెట్రో డీలక్స్‌లో ఫ్లోర్ ఏసీ బస్సులను కొన్నింటిని సమకూర్చుకుంది. వీటిలో కొన్ని బస్సులను విజయవాడ నుంచి గన్నవరం విమానాశ్రయం, గుంటూరు మధ్య నాన్‌స్టాప్ సర్వీసులుగా వినియోగిస్తున్నారు. అలాగే మరికొన్నింటిని విశాఖపట్నం నుంచి అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళానికి నడుపుతున్నారు. అయితే టికెట్ చార్జీలు అధికంగా ఉండడంతో ఇతర బస్సుల ఆక్కుపెన్సీ రేటుతో పోలిస్తే ఏసీ బస్సుల్లో తక్కువగా ఉంటోందని అధికారులు చెబుతున్నారు.

**విద్యుత్ బస్సులు అనవసరం : ఈయూ**

నష్టాల్లో నడుస్తున్న ఏపీఎస్‌ఆర్టీసీ విద్యుత్ బస్సులను కొనుగోలు చేసినట్లయితే మరింత కష్టాల్లో పడడం ఖాయమని ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ) నేతలు పేర్కొంటున్నారు. వివిధ సంస్కరణల ద్వారా ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సంస్థకు ఇ-బస్‌లు భారం కాగలవంటున్నారు. పర్యావరణ పరిరక్షించే బస్సులు కావడంతో ఒక్కోబస్సుకు కేంద్రం నుంచి రూ. 85 లక్షల వరకూ సబ్సిడీ లభిస్తుందన్నారు.

అయితే రూ. 2.15 కోట్లను సంస్థ భరించాల్సి ఉంటుందని తెలిపారు. ఇ-బస్ కొనుగోలుకయ్యే వ్యయంతో మూడు అమరావతి ఏసీ (స్కానియా, ఓల్వో) బస్సులు వస్తాయంటున్నారు. అలాగే సాధారణ బస్సులైతే రూ.50 నుంచి 60 లక్షలలోపే ధరలుండడం వల్ల ఇ-బస్‌లకు బదులుగా వీటిని కొనుగోలు చేయడమే మేలంటున్నారు. ఇప్పటికీ చాలా మార్గాల్లో తెలుగు వెలుగుగా వ్యవహరించే పల్లె వెలుగు సేవలు అందని గ్రామాలు అనేకం ఉన్నాయని వీటిపై దృష్టిని సారించాలని కోరుతున్నారు. వివిధ మార్గాల్లో అనధికారంగా నడిపే ఆటోలు, టెంపోలపై చర్యలు తీసుకొని పల్లె వెలుగు సర్వీసులను నడిపేందుకు కృషి చేస్తే మరిన్ని నష్టాలను అధిగమించేందుకు ఆవకాశం ఉందని సూచిస్తున్నారు.

# 'చింత' పండు

- మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారులు
- కొత్తది వచ్చేవరకూ ఇదే పరిస్థితి

**రాజమహేంద్రవరం :** నిత్యావసర వస్తువైన చింతపండు ధర అమాంతం పెరిగిపోయింది. దీంతో సామాన్యులు చింతపండును వినియోగించడానికి వెనకంజ వేస్తున్నారు. కేజీ కొనేవారు పావుకేజీకే పరిమిత మవుతున్నారు. గత ఏడాది చింతపండు కేజీ కేవలం రూ.65 ఉండేది. ఈఏడాది నవంబర్ పదవ తేదీ వరకు కూడా చింతపండు రేటు కేవలం కేజీకి రూ.80 మాత్రమే ఉండేది. ఆరు వారాలుగా పరిస్థితిలో మార్పు వచ్చింది. చింతపండులో పువ్వు చింతపండు హోల్‌సేల్ మార్కెట్‌లోనే కేజీ రూ.170 నుంచి రూ.240 వరకు గ్రేడింగ్ చేసి విక్రయిస్తున్నారు. రీటైల్‌లో అయితే కేజీ రూ.200 నుంచి రూ260 వరకు కూడా విక్రయస్తున్నారు. పిక్క తీసిన రకం చింతపండు రూ.130 నుంచి రూ.180 వరకు హోల్‌సేల్‌లో విక్రయిస్తుండగా రిటైల్ మార్కెట్‌లో కేజీకి రూ.30 నుంచి రూ.50 మార్జిన్‌తో విక్రయిస్తున్నారు. దిగుబడి తగ్గడంతో ఈ పరిస్థితి తలెత్తిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నప్పటికీ చింతపండు ధర పెరుగుదల విషయం ముందే కనిపెట్టిన దళారీలో మార్కెట్‌లో చింతపండు అందుబాటులో లేకుండా కేవలం కోల్డ్ స్టోరేజీలలో నిల్వ ఉంచడం కారణంగానే ధర పెరుగుదల ఏర్పడినట్లు సమాచారం. భారతదేశంలో పలు రాష్ట్రాలలో, అటవీ ప్రాంతాలలో చింత చెట్లు ఉన్నాయి. చింతచెట్టు కాయలు కాసేందుకు పదేళ్లు పడుతుంది. అడవుల్లో నుంచి చింతపండును గిరిజ నులు ఎక్కువగా సేకరిస్తారు. చింతపండు పిక్కలు ఒలవడం కూడా వారికి వెన్నతో పెట్టిన విద్య. ఆంధ్ర ఏజన్సీ ప్రాంతంలో పండే చింతకాయలను గిరిజన కార్పొరేషన్ ద్వారా సేకరించి విక్రయిస్తున్నారు. ఆంధ్రా, ఒడిశా ప్రాంతంలోని అడవులలో చింత చెట్లు ఎక్కువగా ఉండటంతో అక్కడి నుంచే చాలావరకు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువస్తున్నారు. ఈ సారి పంట తక్కువగా ఉండటం ఒక కారణమైతే మార్కెట్‌లో దళారీలు దీన్ని అవకాశంగా మార్చుకుని కాసులపంట పండించుకుంటున్నారు. తక్కువ ధర ఉండగా కోల్డ్ స్టోరేజీల్లో చింతపండు నిల్వ ఉంచుతున్నారు. ధరలు పెరిగిన సమయంలో విక్రయిస్తూ అందినకాడికి లాభార్జన చేస్తున్నారు.

డిమాండు... సప్లై సూత్రాన్ని ఒంట పట్టించుకుని మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారీల కారణంగా చింతపండు ధర తగ్గుముఖం పట్టడం లేదు. వచ్చే ఏడాది రథసప్తమి సమయానికి కొత్త పంట వచ్చే అవకాశముంది. అప్పుడు మార్కెట్‌లో చింతపండు ధర సగానికి పైగా తగ్గే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు. మరి వంటల్లో చింతపండు వినియోగించాలంటే అప్పటివరకు వేచి చూడాల్సిందే.

## రాష్ట్రంలో గణనీయంగా తగ్గిన సాగువిస్తీర్ణం

- సగటున 60 శాతం వర్షపాతం
- గుంటూరు, ప.గోదావరి, విశాఖపట్నాల్లో కనిష్ట సాగుబడి



**రావా ప్రతినిధి, విజయవాడ :** ఈ ఏడాది రబీ చివరి నాటికి రాష్ట్రంలో 60 వర్షపాతం నమోదు కావడంతో 23.81లక్షల ఎకరాలు సాగుచేయాల్సి ఉండగా,14.28 లక్షల ఎకరాలు మాత్రమే దున్ని సాగుచేశారు. ఈశాన్య రుతుపవనాలు తక్కువగా ఉండటం వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. రుతుపవనాలు అక్టోబర్ 27 నాటికి రాష్ట్రంలోకి ప్రవేశించడం, సగటున 293.3 మిల్లీమీటర్ల వర్షం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 177.5 మిమీ వర్షం నమోదైంది. దీంతో పప్పు ధాన్యాల సాగుకూడా తగ్గుముఖం పట్టింది. సాధారణంగా 9.77 లక్షల హెక్టార్ల బదులు 8.17 లక్షల సాగు మాత్రమే రైతులు చేపట్టారు. వరిసాగు 2.68 లక్షల హెక్టార్ల , 7.33లక్షల హెక్టార్లు సాగుచేశారు. శ్రీకాకుళంలో వర్షాలు సకాలంలో కురియడం మూలంగా 97 శాతం సాగులోకి వచ్చింది. తూర్పుగోదావరిలో మాత్రం 19 శాతం సాగు పూర్తయింది.రాయలసీమలోని చిత్తూరు జిల్లాలో 89 శాతం, అనంతరపురం 82, కర్నూలు 80, కడప 72 శాతం సాగు పూర్తయింది. గుంటూరులో 30, పశ్చిమగోదావరిలో 50 విశాఖపట్నం 55, నెల్లూరుల్లో 54, విజయనగరంలో 64 శాతాలుగా నమోదైంది.

# రాజ్యాంగ స్ఫూర్తి లేమితో ఆరాచకం

**ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా**

**న్యూఢిల్లీ :** రాజ్యాంగ సార్వభౌమత్వం, స్ఫూర్తి కొరవడడం ఆరాచకత్వానికి దారితీస్తుందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా అన్నారు. రాజ్యాంగ సార్వభౌమత్వం సుప్రీం అని, దానికి అన్నీ కూడా లొంగివుండాలని చెప్పారు. ఆల్ ఒడిశా లాయర్స్ అసోసియేషన్ ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో మిశ్రా మాట్లాడుతూ, రాజ్యాంగ సార్వభౌమత్వం లేకపోవడం వల్ల దేశం అరాచకత్వంలో మునిగిపోతోందని, చట్టాలకు అందరూ కట్టుబడడం తప్పనిసరని చెప్పారు. "మన మందరం రాజ్యాంగ సార్వభౌమత్వం కింద ఉన్నాం. రాజ్యాంగ అధిపత్యానికి మనమందరం లొంగివుండాలి" అని మిశ్రా అన్నారు. "చట్టసభల సభ్యులు, అధికారులు, న్యాయవ్యవస్థకు చెందిన వారితో సహా అందరూ రాజ్యాంగ సార్వభౌమత్వం కింద పనిచేయాలన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి" అని సూచించారు. వృత్తి పవిత్రతను కాపాడాల్సిందిగా న్యాయవాదులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రజలకు సేవలందించాలని మిశ్రా న్యాయ వాదులకు ఉద్బోదించారు. ఒడిశా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాలలో 170కిపైగా కొత్త కోర్టులను ఏర్పాటు చేసిందని, మరో 50 కోర్టులను త్వరలో ప్రారంభించనున్నదని చెప్పారు. మారుతున్న ఆర్థిక పరిస్థితి, ప్రపంచీకరణ నేపథ్యంలో వివాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. వివిధ చట్టాలు తీసుకువస్తున్నారు. అనేక క్వాసీ-జ్యుడీషియల్ ఫోరా ఏర్పడుతోందని, వివిధ స్వభావాల నేరాలు చోటుచేసుకుంటున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలోని పేద క్షకిదారులకు నిబద్ధతతో సేవలు అందించవలసిందిగా న్యాయవాదులకు నవీన్ పట్నాయక్ పిలునిచ్చారు.

## పోలీసు దళపతి వీడ్కోలుకు ఘనంగా ఏర్పాట్లు

**రాజధాని ప్రతినిధి, మంగళగిరి :** పదవీ విరమణ చేస్తున్న డీజీపీ (పోలీసు దళపతికి) నండూరి సాంబశివరావుకు ఘనంగా వీడ్కోలు పలికేందుకు గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీసు 6 వ బెటాలియన్ వేదిక కానుంది. ఈ నెల 31 వ తేదీ ఉదయం 7.45 గంటలకు డీజీపీకి వీడ్కోలు పలకటానికి రిహార్సల్ చేస్తున్నారు. రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు 8 బెటాలియన్‌ల నుంచి ఎంపిక చేసిన 240 మంది సిబ్బంది కవాతులో పాల్గొనటానికి మంగళగిరి బెటాలియన్‌కు చేరుకున్నారు. వీరంతా ఇప్పటికే కవాతు రిహార్సల్స్ పూర్తి చేశారు. సాయుధ పోలీసులతో పాటు ఏఆర్ పోలీసులు పాల్గొంటారు. 90 మంది బ్యాండ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర హోంశాఖలోని ఉన్నతాధికారులు, ఐపీఎస్ ఉన్నతాధికారులు, జిల్లాల ఎస్పీలు ఇక్కడి చేరుకుంటున్నారు.

## ఎస్సీ, మైనారిటీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ), స్పైన్‌క్రోసర్వ్‌గ్లోబల్ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్సీ, మైనారిటీ నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యం కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వ సర్టిఫికేట్ ఇస్తామని స్పైన్‌క్రోసర్వ్ గ్లోబల్ సొల్యూషన్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి జె.ఎస్.అజహర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హత 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హతల సర్టిఫికెట్స్, ఆధార్, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరన పత్రం జిరాక్స్ కాఫీలతోపాటు 4 పాస్ట్‌ఫోర్టు సైజ్ ఫోటోలతో పట్టాభిపురంలోని తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 0863 -2233129,8341628464 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

# మసీదు మౌజన్ హత్య

**రాజమహేంద్రవరం :** స్థానిక లాలాచెరువు బత్తిన నగర్ మసీదులో పరిచారకుడు (మౌజన్) హత్యకు గురయిన సంఘటన స్థానికంగా సంచలనమైంది. వివరాలిలా ఉన్నాయి. బీహార్‌కు చెందిన మహ్మద్ ఫరూక్ (60) మూడు నెలల క్రితం నుంచి లాలాచెరువు బత్తిన నగర్‌లో మసీదులో పరిచారకుడుగా ఉంటున్నారు. తెల్లవారుజామున 2,3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కర్రతో మోది చంపేశారు. తెల్లవారుజామున 4,30కి మసీదుకు ప్రార్థన కోసం వచ్చిన మౌస్ మౌజాన్ రక్తపు మడుగులో పడి ఉండటం చూసి పోలీసులకు, మసీదు పెద్దలకు సమాచారమందించారు. దాంతో అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి, సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎస్పీ సంఘటన వివరాలు అడిగా తెలుసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ కేసును త్వరితగతిన దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముస్లిం సోదరులు సంయమనం పాటించాలని కోరారు.

**తక్షణమే దుండగులను అరెస్టు చేయాలి**

మసీదులోకి చొరబడి హత్య చేయడంతో ఆగ్రహించిన సుమారు రెండువేల మంది ముస్లింలు జాతీయ రహదారిలో లాలాచెరువు, దివాన్ చెరువు వద్ద రోడ్డుపై బైఠాయించి హైవేను దిగ్బంధం చేశారు. మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, తక్షణం దుశ్చర్యకు పాల్పడిన దుండుగులను అరెస్టు చేసి ఉరి తీయాలని డిమాండు చేస్తూ ఉందయం పదకొండు గంటల నుంచి ధర్నాను నిరవధికంగా కొనసాగిస్తున్నారు. పోలీసులు మాత్రం ట్రాఫిక్‌ను వివిధ మార్గాల ద్వారా మళ్ళిస్తున్నారు.

## ముమ్మారు తలాక్ ఎలా చెల్లుతుంది?

**యూపీ మంత్రి రజా ప్రశ్న**

**లక్నో :** ట్రిపుల్ తలాక్‌ను సమర్థిస్తున్న వారిని యూపీకి చెందిన ముస్లిం మంత్రి దుయ్యబట్టారు. మూడుసార్లు 'నిఖా' ( పెళ్లి) జరగనప్పుడు మూడుసార్లు 'తలాక్' అని చెప్పగానే విడాకులు ఎలా చెల్లుబాటు అవుతుందని వక్ఫ్, హజ్ మంత్రి మోసిన్ రజా ప్రశ్నించారు. అది సరైనదే అయితే మూడుసార్లు నమాజ్ అని ఉచ్ఛరిస్తే నమాస్ చేసినట్లే అవుతుంది. కదా అంటూ విమర్శించారు. 'ట్రిపుల్ తలాక్‌తో విడాకులు పొందవచ్చునని ఎక్కడా లిఖితపూర్వకంగా లేదు. రోజా (ఉపవాసం) అని మూడు సార్లు అంటే రోజా ఆచరించినట్లు అవుతుందా? రోజా ఒక విధానం.. హజ్ ఒక ప్రక్రియ.. వాటిని ఆచరించాల్సి వుంటుందేగానీ మూడుసార్లు రోజా అనో హజ్ అనో ఉచ్ఛరిస్తే సరిపోదు.. తలాక్ కూడా అంతే' అని పిటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో రజా అన్నారు. ట్రిపుల్ తలాక్‌ను ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు సమర్థిస్తుండడాన్ని ఆయన తప్పుబట్టారు. సొంత ప్రయోజనాల కోసం లాబోర్డు సున్నిత అంశాలను పరిహాసం చేస్తోందని విమర్శించారు. ఇలాగే సాగితే రేపు మసీదుకు వెళ్లి ప్రార్థనలు చేయాల్సిన అవసరం లేదు. మూడు సార్లు నమాజ్ అంటే సరిపోతుందని చెబుతుంది. షరీయా ప్రాథమిక పాఠశాలను ఏఐఎంపీఎల్‌బీ నేర్చుకోవాలి' అని రజా అన్నారు. అసలు ఏ అర్హతతో ముసాయిదా బిల్లులో ఏఐఎంపీఎల్‌బీని భాగస్వామి చేశారన్నది విపక్షాలు వివరించాలన్నారు. సామాజిక సంక్షేమం కోసం పనిచేసే చాలా సంస్థలు ఉన్నాయని, ఏఐఎంపీఎల్‌బీ కూడా అలాంటిదేనని రజా చెప్పారు. ట్రిపుల్ తలాక్ అంటే నిస్సహాయ మహిళల హక్కులను కాలరాయడమే అని ఆయనన్నారు. కాగా, ముస్లిం లా బోర్డు ట్రిపుల్ తలాక్ బిల్లును స్వాగతించడం, అది ఖురాన్‌కు అనుగుణంగా ఉండాలని సూచించడం విదితమే.

## సీడ్ యాక్సిస్ రోడ్డు బాధితులకు అండగా ఉంటాం

**మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి**

**రాజధాని ప్రతినిధి మంగళగిరి :** రాజధాని నిర్మాణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేయనున్న సీడ్ యాక్సిస్ రోడ్డు కారణంగా నివాసాలు కోల్పోయే బాధితులకు వైసీపీ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి హామి ఇచ్చారు. మండలంలోని నిడమర్రు గ్రామం గుండా 160 అడుగుల వెడెల్పుతో తుళ్ళూరు మండలం వెలగపూడి గ్రామం వరకు నిర్మించతలపెట్టిన సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం వల్ల నిడమర్రు గ్రామంలోని దళితవాడకు చెందిన దాదాపు 100 నివాస గృహాలను తొలగించాల్సి వుంది. ఈనేపథ్యంలో సోమవారం స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిని కలసి తమ గోడును వెళ్లసుకున్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అధికారులు మార్కింగ్ ఇచ్చారని, అయితే దీనికి ప్రత్యామ్నాయంగా సుమారు 50 అడుగుల దూరంలోని ఖాళీ స్థలంలో రోడ్డు నిర్మాణం చేస్తే ఇళ్లను తొలగించే అవకాశం వుండదని వారు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి విషయం తెలిసినా అధికారులు దళితుల ఇళ్లను ఖాళీ చేయించాలనే ఉద్ధేశ్యంతోనే ఇళ్ల మధ్య నుంచి సీడ్ యాక్సిస్ రోడ్డుకు మార్కింగ్ వేసారని వాపోయారు. వాస్తవానికి సీఎం చంద్రబాబు నాయుడుకు భయపడి దళితులు రాజధాని నిర్మాణానికి తమ భూములు , ఇచాచ్రని, ఇప్పుడు సీడ్ యాక్సిస్ రోడ్డు కారణంగా నివాసాలు కూడా కోల్పోతే ఇక తాము ఎక్కడ నివశించాలని ఆందోళన వ్యక్తం చేశారు.


## మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మి జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుభాని | 97040 74820, |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్వి. పున్నారావు | 9848407935 |
| | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| | రాజా గోల్డ్ కవరింగ్ | తుళ్ళూరు | చుండూరు పద్మావతి | 9581500500 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

**మ్యారేజీ లింగ్స్**

| | | |
|---|---|---|
| షేక్ జానీ | విజయవాడ | 9985394613 |

# రౌడీ రాజకీయాలపై ఉక్కుపాదం మోపాలి

(మొదటిపేజీ తరువాయి)

కులమతాలకు వ్యతిరేకంగా పొందాను. దేనికి భయపడను.



**ప్రత్యేక హోదా, విభజన హామీల అమలులో కేంద్రప్రభుత్వ అలసత్వానికి కారణం ఏమిటి ? అధికార పార్టీ ప్రత్యక్షంగా, ప్రతిపక్షం పరోక్షంగా కేంద్రానికి అనుగుణంగా ఉండటమే కారణమా ?**

**జవాబు :** పరోక్ష మిత్రపక్షంగా మేములేము. కచ్చితంగా విభజన హామీలపై కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం ప్రకారం రూ. 1లక్షా 98 వేల కోట్లు మనకు రావాలి. దీంతో పాటు ప్రత్యేక హోదా రావాలి. ఇవాళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 1 లక్షా యాభై వేల కోట్లో రూ. 2 లక్షల కోట్లో ఇస్తున్నామని చెప్పి కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతున్నారు. దీనికి మనకు రావలసిందైతే అదనంగా వాళ్లు ఇచ్చిందేముంది ?. మనకు రావలసిన రూ. 1 లక్షా 98 వేల కోట్లు కాకుండా అదనంగా ఏమైనా ఇచ్చినట్లయితే ప్యాకేజీ అనుకోవచ్చు. ఏదైమైనా ఓటుకు నోటుకు కేసును మరుగున పెట్టటానికి పోలవరం ప్రాజెక్టును ముందుకు తీసుకురావటం, ప్రత్యేక హోదాకు బదులు ప్యాకేజీ తీసుకు రావటం అనేది సరైంది కాదు. దీనివల్ల రాష్ట్ర ప్రజలు దెబ్బ తిన్నారు. ప్రత్యేక హోదాతో 50లక్షలపై చిలుకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. 950 కి॥మీ పొడుగున పరిశ్రమలు (కోస్టల్ కారిడార్) నిర్మాణం చేస్తే భవిష్యత్తు అద్భుతంగా ఉండేది. ఉత్తరాంచల్ ప్రాంతంలో ప్రత్యేక హోదా ఉండటం వల్ల విజయవాడ నుంచి వెళ్లి 50 మంది మెడికల్ ఫ్యాక్టరీలు పెట్టారు. అంతేకాకుండా ప్రత్యేకహోదాలో గజం లక్షరూపాయలు అక్కడ పలుకుతోంది. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో ల్యాండ్ ధర పెరిగింది. మైమైతే జగన్ గారితో కలసి పోరాడుతూనే ఉన్నాం. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ప్రజల ఆశయాన్ని అడియాసలు చేస్తున్నది అధికార తెలుగుదేశం పార్టీయే.

**ప్రత్యేక హోదాపై మళ్లీ రాజకీయపార్టీలన్నీ కలసి పోరాటం చేసే అవకాశం ఉందా ?**

**జవాబు :** పార్టీలన్నీ కలసి టి.డి.పి. తో పాటు కలసి పోరాటం చేస్తే ప్రత్యేక హోదాను సాధించుకోవచ్చు. లేదంటే కేంద్రంలో ప్రభుత్వం మారితే కూడా హోదా వచ్చే అవకాశం ఉంది. తిరుపతి వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రత్యేక హోదా హామీ ఇచ్చి తుంగలో తొక్కారు. అంతకంటే దారుణం ఇంకేమీలేదు. అదొక్కటి వస్తే రాష్ట్ర అభివృద్ధి బ్రహ్మాండంగా ఉంటుంది. కేవలం కంప్యూటర్‌లో చాయా చిత్రాలు చూపటమే తప్ప అభివృద్ధి రాజధానిలో జరగలేదు. ఈ మూడేళ్లలో రెండు భవనాలు మాత్రమే కట్టారు.

**2018లోపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందా ?**

**జవాబు :** కచ్చితంగా పూర్తి కాదు. ఎవరు చేయాలి ఎవరి హయాంలో చేస్తే ఎవరికి పేరొస్తుంది. డబ్బులు ఎవరు సంపాదించుకోవచ్చు. ఇవే తప్ప సాధ్యాసాధ్యాలు బేరెజు వేసుకుని బేషరతుగా పోలవరం నిర్మాణం జరపటంలేదు. నదులు అనుసంధానం చేస్తామంటున్నారు.

( కృష్ణా, గోదావరి, పెన్నా) నదుల అనుసంధానికి శ్రీకారం చుట్టింది. ఎన్నో సంవత్సరాలుగా మరుగున పడి ఉన్న పోలవరం ప్రాజెక్టును బయటికి తీసింది రాజశేఖరరెడ్డి ,ఆ రోజున కాలువలు వేసారు. ఆ రోజు ప్రాజెక్టు లేకుండా కాలువలేవంటున్నారు. పట్టిసీమ ప్రాజెక్టులో 1500 కోట్ల రూపాయలు అడ్డంగా తిన్నారు. ఆ కాలువల ద్వారానే వీటిని తీసుకుని రావటం జరుగుతున్నది. 2019 చివరకు కూడా పోలవరం అవ్వదని నా అంచనా.

**రాష్ట్ర ప్రజలందరికీ గౌతంరెడ్డి అండగా ఉంటారనే భావన ఉంది. వచ్చే సంవత్సరం కూడా అలానే ఉంటారని ఆశిస్తున్నారు. నూతన ఏడాది మీ మేసేజ్‌ను ఇవ్వవలసిందిగా కోరుతున్నాం ?**

**జవాబు :** ప్రజా వాణిని రాజధాని వార్తలు ద్వారా వినిపించేవారికి, ఆ పేపర్‌ను స్నేహపూర్వకంగా ప్రేమించే వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ, భవిష్యత్తులో కులమతాలకు రౌడీయిజానికి వ్యతిరేకంగా ఉండే ప్రభుత్వం మరీ ముఖ్యంగా ప్రజలకు అండదండలుగా ఉండే ప్రభుత్వం రావాలని కోరుకుంటూ సమాజంలో జరుగుతున్న రుగ్మతలను వెలికి తీసి, పరిశోధనాత్మక జర్నలిజంలో రాజధాని వార్తలు ముందుండాలని ఆశిస్తున్నాము.

## స్మార్ట్ మొబిలిటీ కార్పొరేషన్ ఏర్పాటు : మంత్రి లోకేష్



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, వినియోగం పెంచేందుకు స్మార్ట్ మొబిలిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎలక్ట్రానిక్స్, ట్రాన్స్‌పోర్ట్, పరిశ్రమలు, ఆర్టీసీ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 2017-2020 పై చర్చించారు. ఎలక్ట్రిక్ వాహనాల నుంచి విడి భాగాల తయారీ వరకూ పూర్తి స్థాయి ఎకో సిస్టం ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చే విధంగా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు, ఎలక్ట్రిక్ వెహికల్ పార్క్‌లు ఏర్పాటు చేసే విధంగా పాలసీ రూపొందించాలని సూచించారు. ఛార్జింగ్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రైవేట్ పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతామన్నారు. వచ్చే మూడు ఏళ్లలో 30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే విధంగా పాలసీ రూపొందించాలన్నారు. 60 వేల మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఈ పాలసీని రూపకల్పన చేస్తామన్నారు. ఈ పాలసీలో సబ్సిడీలు, రాయితీలు ఇస్తామన్నారు. పూర్తి స్థాయి వ్యవస్థ ఏర్పాటుతో విశాఖపట్నంలో పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. వీలైనంత త్వరగా పాలసీ తుది రూపు తీసుకొచ్చి ముఖ్యమంత్రితో చర్చించి ఆమోదం తీసుకోవాలని అధికారులకు మంత్రి నారా లోకేష్ సూచించారు. ఐటి సెక్రటరీ విజయానంద్, ఐటి సలహాదారు జేఏ చౌదరి, పరిశ్రమల శాఖ సెక్రటరీ సాల్మన్ ఆరోక్య రాజ్, ఆర్టీసీ ఎండీ మాలకొండయ్య, పరిశ్రమల శాఖ కమిషనర్ సిదార్థ్ జైన్ పాల్గొన్నారు.

## కాపు సంక్షేమానికి రూ.6.60 కోట్ల మంజూరు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కాపుల సంక్షేమానికి భవనాలు, కళ్యాణమండపం నిర్మాణానికి బీసీ సంక్షేమాశాఖ రూ. 6.60 కోట్లను మంజూరు చేసింది. ఇందుకు పాలనాపరమైన ఆమోదాలను తెలియచేస్తూ ఆశాఖ కార్యదర్శి బి ఉదయలక్ష్మి వేర్వేరు జీవోలను జారీ చేశారు. తూర్పుగోదావరిజిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో రూ. 2కోట్ల వ్యయంతో కాపు కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు. అలాగే అనంతపురంలో రూ. 2 కోట్లు, విశాఖజిల్లా పెందుర్తి మండలం చీమలపల్లి గ్రామంలో రూ. 1.10 కోట్లు, కడపజిల్లా బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లి గ్రామంలో రూ. 1.50 కోట్ల వ్యయంతో కాపు సంక్షేమ భవనాలను నిర్మిస్తారు. వీటికి అవసరమైన భూముల సేకరణ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ తదుపరి చర్యలు తీసుకోవాలని కార్యదర్శి జీవోల్లో కోరారు.

## 3నెలల కనిష్టానికి చేరిన డాలర్

**టోక్యో :** 2017లో డాలర్ సూచీ 10 శాతం తగ్గిందని చెప్పవచ్చు ఈ ఏడాది ముగింపులో డాలర్ ఇతర దేశాల కరెన్సీలతో పోల్చి చూసుకుంటే అత్యంత కనిష్టానికి దిగజారింది. యూరో స్టెర్లింగ్ దూకుడు నమోదు చేయగా డాలర్ ఈ ఏడాది మొత్తంమీద 10 శాతం నష్టంలో నమోదైంది. 2003 నుండి పరిగణలోకి తీసుకుంటే ఈ ఏడాది అతి తక్కువగా నమోదైనట్లు తెలుస్తోంది. 2017 ప్రథమార్ధంలో లాభాల్లో నమోదైన డాలర్ ట్రంప్ ద్రవ్యోల్బణ అనుకూల నిర్ణయాలతో మరింత దిగజారింది. యూరో 3 నెలల గరిష్టానికి చేరి 14శాతం పెరుగుదలతో 1.1982 డాలర్‌గా నమోదైంది. 2003 తరువాత ఇదే అత్యధికమని చెప్పవచ్చు మార్చి4న ఇటలీ ఎన్నికలు జరగనున్నట్లు ప్రకటించడంతో సాధారణ కరెన్సీలో కూడా పలుస్వల్పకాలిక మార్పులు సంభవించినట్లు తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ వైదొలి గేందుకు 2016లో జరిగిన ఎన్నికల నుండి స్టెర్లింగ్ విలువ 10 శాతానికి పైగానే దిగజారింది. ఈ ఏడది స్టెర్లింగ్ డాలర్‌తో పోల్చి చూసుకుంటే మాత్రం 9.5 శాతం పైగా పుంజుకుందని చెప్ప వచ్చు. స్టెర్లింగ్ సగం శాతంతో మూడు వారాల గరిష్టానికి చేరి 1.3511 డాలర్లుగా నమోదైంది.

# ప్రజల డిపాజిట్లకు ప్రభుత్వం ఎసరు!

- పెద్దనోట్ల రద్దుతో వైట్‌గా బ్లాక్‌మనీ
- జీఎస్‌టీ వల్ల ప్రజలపై పెను భారం
: సెమినార్‌లో డాక్టర్ కె.నాగేశ్వర్

**భద్రాచలం :** "దేశంలో ఆర్థిక పరిణా మాలు వేగంగా మారుతున్నాయి. ప్రజల బ్యాంకు డిపాజిట్లకు ప్రభుత్వం ఎసరు పెడుతున్నది. ఇందు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫైనాన్సియల్ రిజర్వేషన్ డిపాజిట్ ఇన్సూరెన్స్ బిల్లును ఆమోదించేందుకు కుట్రలు చేస్తున్నాయి. ఎఫ్‌డీఆర్‌ఐ బిల్లును ప్రజలంతా వ్యతిరేకించాలి" అని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని అర్యవైశ్య సత్రంలో "జీఎస్టీ,ఎఫ్‌డీఆర్‌ఐ, పెద్దనోట్ల రద్దు- వివిధ రంగాలపై ప్రభావం" అనే అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎక్కువగా కార్పొరేట్లు తీసుకున్న అప్పులు తిరిగి కట్టకపోవటంతో బ్యాంకులు దివాళా తీసున్నాయన్నారు. మొత్తం రూ. 8 లక్షల కోట్లు తిరిగి చెల్లించని బకాయిలుగా ఉన్నాయని, అందులో 25 శాతం అప్పులు 12 కంపెనీలవేనన్నారు. అందులో మోడీ అనుచరుడు గౌతమ్ ఆదానీ, అంబానీ ఉన్నారని చెప్పారు. వారు అప్పులు కట్టకపోవటంతో బ్యాంకుల సుస్థిరతకు ప్రమాదం వచ్చిందన్నారు. జీ-20 దేశాల సదస్సులో దీనిపై ఓ బోర్డును వేశారని, ఆ బోర్డు సూచన మేరకు ఎఫ్‌డీఆర్‌ఐ బిల్లును గత శీతాకాల పార్లమెంటులో మోడీ సర్కారు పెట్టిందని, ఇప్పుడు ఆ బిల్లును ఆమోదించుకునేందుకు యత్నిస్తోందని చెప్పారు. అదే జరిగితే బ్యాంకుల్లోని ప్రజల డిపాజిట్లు ఇక రావన్నారు. అందుకే ప్రజలు ఈ బిల్లును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పెద్దనోట్ల రద్దు వల్ల నల్లధనం పూర్తిగా తెల్లధనంగా మారిందని, నోట్ల రద్దు దేశంలో కొందరికి మనీ లాండరింగ్ పథకంగా ఉపయోగపడిందని విమర్శించారు. పెట్రోల్ ఉత్పత్తులను ఎందుకు జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పెన్నులు, పెన్సిల్స్, కాగితాలు, ఎక్సర్‌సైజ్ పుస్తకాలపై పన్నులు వేయడం దారుణమన్నారు. క్యాష్‌లెస్ ఏటీఎం పేరుతోనూ సర్వీస్ టాక్స్‌లు వసూలు చేస్తున్నారన్నారు. పిల్లలు తినే బిస్కెట్లపై 18శాతం పన్ను వేసి, బంగారంపై మూడు శాతం పన్ను ఏంటని ప్రశ్నించారు. ఈ విధానాలపై విస్తృత ప్రచారం జరిపి ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. బండారు శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ఎమ్మెల్యే సున్నం రాజయ్య, మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షులు కొండిశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కంభం పాటి సురేష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు బ్రహ్మ దేవర విజరు కుమార్, సీపీఐ(ఎం) జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ సుదర్శన్‌రావు, సీపీఐ(ఎం) నాయకులు యలమంచిలి రవికుమార్, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు ఖాళీ







**నెల్లూరు :** ప్రభుత్వం అమలుకు ప్రతి పాదిస్తున్న ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ (ఎఫ్ఆర్‌డీఐ) బిల్లు, 2017 జనాన్ని తీవ్రంగా భయపెడుతోంది. ఈ బిల్లులోని సెక్షన్ 52 ప్రకారం డిపాజిట్ సొమ్ము ఉపసంహరణ సాధ్యం కాదన్న భయం, ఆందోళన ఖాతాదారుల్లో నెలకొంది. దీంతో తమ డిపాజిట్లను ఉపసంహరించుకునేందుకు జిల్లాలోని షెడ్యూలు బ్యాంకుల ఖాతాదారులు ఆయా బ్యాంకుల దగ్గరకు పరుగులు పెడుతున్నారు. ప్రతి రోజూ ఏటీఎం నుంచి ఎంత మొత్తం ఉపసంహరించగలిగితే అంత మొత్తం ఉపసహరిస్తున్నారు. ఫలితంగా చాల చోట్ల ఏటీఎంల్లో నగదు నిల్వలు అడుగంటాయి. ఇప్పటి వరకు బ్యాంకుల రక్షణకు ప్రభుత్వం అనుసరిస్తున్న బెయిలవుట్ విధానానికి బదులుగా ప్రతిపాదిత బిల్లులో చేర్చిన బెయిల్ ఇన్ క్లాజు ఈభయానికంతటికీ కారణంగా చెప్పాలి. ఖాతాదారుల సమ్మతి లేకుండానే వారి ఖాతాల్లోని డిపాజిట్ సొమ్మును వినియోగించుకునేందుకు, డిపాజిట్ కాలపరిమితిని మార్పులు చేసేందుకు ఈక్లాజు వెసులు బాటు కల్పిస్తోందని తెలుస్తోంది. బీమా పరిధికి లోబడిన డిపాజిట్‌ను తాకేందుకు బ్యాంకులకు అధికారం లేదు. ప్రస్తుతం రూ.లక్ష డిపాజిట్లకే బీమా సదుపాయం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదికాక మిగిలిన మొత్తన్ని బెయిల్ ఇన్ క్లాజును అనుసరించి బ్యాంకులు ఉపయోగించుకోవచ్చనేది పలువురి నిపుణుల అభిప్రాయంగా ఉంది. అయితే, డిపాజిట్ సమయంలోనే ఖాతాదారుని నుంచి తగిన అనుమతి పొందకుండా ఆయా డిపాజిట్లలోని నగదును వినియోగించుకునేందుకు బ్యాంకులకు అధికారం లేదు. బిల్లుకు సంబంధించిన సమాచారం వెలుగు చూసినది మొదలు ఖాథాదారులు ఏదో ఒక కారణం చెప్పి వారి డిపాజిట్లలోని నగదు తీసుకోవడానికి ప్రాధాన్యతనిస్తున్నారని జిల్లాలోని సీనియరు బ్యాంకు మేనేజరు ఒకరు తెలిపారు. పిల్లల పెళ్లికనో, ఇంటి నిర్మాణానికనో, వైద్య అవసరాల కోసమనో, పాత బాకీల చెల్లించడానికనో ఖాతాదారులు కారణాలు చెబుతున్నారని మేనేజరు తెలిపారు. వారి భయాన్ని పోగొట్టలేక పోతున్నామన్నారు. బ్యాంకుల్లోని వారి డిపాజిట్లకు వచ్చిన ముప్పేమీ లేదని వారికి నచ్చజెప్పలేకపోతున్నామన్నారు. బిల్లు విషయంగా ఇప్పటికిపుడు భయపడాల్సిందేమీ లేదని అధికారుల అభిప్రాయంగా ఉంది. 2016 నవంబరు లో పెద్ద నోట్ల రద్దును ప్రభుత్వం ప్రకటించిన సమయంలోనూ జనంలో ఇంచు మించు ఇలాంటి భయాలే కనిపించాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఖాతాదారుల్లో భయాలు, ప్రభుత్వం మీద అపనమ్మకాలు ఎక్కువగా వ్యక్తమవుతున్నాయి. పెద్ద నోట్ల రద్దు దగ్గర నుంచి సామాన్య పౌరుడుని ఇక్కట్లకు గురి చేసే విధంగానే ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలున్నాయి. జనాన్ని అనవసరంగా ఇబ్బందులు పెడుతున్న బీజేపీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆరెస్సెస్‌కు మద్దతుదారుగా గుర్తింపు పొందిన కావలిలోని జీఎస్టీ వ్యవహారాల నిపుణుడు స్పష్టం చేశారు.

## బందరు పోర్టుకు మార్చిలో శంకుస్థాపన

**రాజధాని ప్రతినిధి - మచిలీపట్నం :** 2018 మార్చిలో బందరు పోర్టు శంకుస్థాపన చేయాలనే లక్ష్యంతో ఉన్నామని రాష్ట్ర న్యాయ, యువజన సంక్షేమం, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కలెక్టరేట్‌లో ముడ కార్యాలయంలో మంత్రి ముడ అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం పోర్టు వస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమని అన్నారు. పోర్టు నిర్మాణానికి భూపవీకరణ వేగవంతం చేయడానికి రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. భూసమీకరణ వల్ల రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. భూసమీకరణ లేదా భూసేకరణ విషయంలో రైతులు ఏకాభిప్రాయానికి వచ్చి పోర్టుకు సహకారించాలని కోరారు. ఈ నెల 28వ తేదీన మరలా రైతులతో ముడ అధికారులతో సమావేశం నిర్వహిచనున్నట్లు తెలిపారు. ఈనెల 29 లేదా 30వ తేదీన పోర్టు గ్రామాల నుంచి సుమారు 300 మంది రైతులను ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లి వారి సందేహాలు నివృత్తి చేసి, ముఖ్యమంత్రి సలహాలు, సూచనలు స్వీకరించి వచ్చే మార్చిలో శంకుస్థాపన చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ల జగన్నాధరావు మాట్లాడుతూ బందరు పోర్టుతోనే ఈ ప్రాంతం అభివృద్ధి సాధ్యమని, రైతులకు తగిన అవగాహన కల్పించి పోర్టు నిర్మాణానికి సానుకూల వాతావరణం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, బందురు ఆర్‌డిఓ జె. ఉదయభాస్కర్, గొర్రెపాటి గోపిచంద్, జడ్పిటిసి లంకె నారాయణప్రసాద్, మార్కెట్ యార్డు ఛైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణం, వాలిశెట్టి తిరుమలరావు కుంచే దుర్గా ప్రసాద్, రైతులు తోట రాము, మెండు భానుమూర్తి, సర్పంచ్ పాండురంగారావు, అయోధ్య పాల్గొన్నారు.

## కొత్త డీఎస్సీలో కంప్యూటర్ టీచర్ పోస్టులు..?

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** కొత్త డీఎస్సీలో కంప్యూటర్ పోస్టులనూ భర్తీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. నూతన విద్యావిధానంలో కంప్యూటర్ విద్యకు అధిక ప్రాధాన్యత నెలకొంది. సర్వశిక్షా అభియాన్, మాధ్యమిక విద్యాశాఖల ఆధ్వర్యాన ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ విధానంలో విద్యార్థులకు బోధన అందించేందుకు కృషి కొనసాగుతోంది. కంప్యూటర్ ఆధారంగానూ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని సర్కారు ఉన్నత పాఠశాలల్లోనూ దాదాపు మూడు వేల కంప్యూటర్ పోస్టులను భర్తీ చేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల నిర్వహణ, కంప్యూటర్ ఆధారిత శాఖాపరంగా కంప్యూటర్ పోస్టుల అవసరముంది. స్కూలు అసిస్టెంట్ పోస్టుల కేడర్‌లో కొత్తగా కంప్యూటర్ టీచర్ల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఈ డీఎస్సీతోనే రాత పరీక్ష ఆధారంగా కంప్యూటర్ పోస్టుల వివరాల్ని అందుబాటులో ఉంచుతారని తెలిసింది. అభ్యర్థులు బీటెక్, ఎంసీఏ, ఎంఎస్ కంప్యూటర్స్ కోర్సుల విద్యార్హతతో పాటు బీఈడీ కలిగి ఉండాలి. ప్రభుత్వం కంప్యూటర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం హర్షణీయమని ఎమ్మెల్సీ డాక్టర్ గాదె శ్రీనివాసులు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్ల సమస్యల్ని పరిష్కరించకుండా కొత్త పోస్టులను భర్తీచేస్తే ప్రభుత్వానికి తలనొప్పులు వచ్చే అవకాశముంది. నూతన డీఎస్సీలో 12,370 ఖాళీలున్నట్లు ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన విషయం విధితమే. వాటికి అదనంగా మరో 1930 పోస్టులు కలవనున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ పోస్టులలో 4,101 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి అనుమతి రావాల్సి ఉంది. ఇందులో స్కూలు అసిస్టెంట్లు, ఎస్జీటీలు, భాషా పండినట్లు. పీఈటీ పోస్టులున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలు, సబ్జెక్టుల వారీగా డీఎస్సీ ఖాళీల భర్తీ వివరాల్ని ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు. పోస్టుల వివరాలు తెలియక అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు.

## కాలమ్

### "హ్యాపీ, న్యూఇయర్.. చాదస్తం నో హియర్.."

చాదస్తం చంకన ఎక్కితే మూఢత్వం నెత్తినెక్కి నృత్యం చేస్తుంది.!
కాకపోతే ఈ కొత్త కొర్రీలేంటి?
జనవరి 1న కొత్త సంవత్సర వేడుకగా జరుపుకుంటే
ఈ చాదస్త శిఖామణులకు వచ్చే నష్టం ఏంటి?
మంచి ఎక్కడ ఉన్నా దాన్ని చేతులారా తీసుకోవాలి.
సొంతింట్లో అయినా చెత్త ఉంటే దానిని నిర్దాక్షిణ్యంగా బయట పారేయాలి. పాత కథలు చెప్పుకుంటూ కూచుంటే ఫలితం లేదు.
చాదస్తపు కథలు చెప్పే వాళ్ళు తొలుత ఒక విషయం చెప్పాలి.
మన దేశం మొత్తానికి ఉగాది ఒకేరోజున జరుగుతుందా?
కేరళ సంవత్సరాది ఒకటి.. తెలుగు వాళ్ళది మరొకటి.. తమిళులది మరోరోజు.. గుజరాత్‌లో ఒకటి.. ఉత్తరప్రదేశ్‌ల్లో ఇంకొకటి.. విశాఖ మన్యంలోని గిరిజనులకు మైదాన ఉగాది పట్టనే పట్టదు.
వారికి కొత్తల పండగ వేరే ఉంది. ఎవరి కథలూ, కారణాలూ వాళ్లకు ఉన్నాయి. వాటన్నిటినీ గౌరవించాలి. అది సంస్కారం. మన రాజ్యాంగ నిర్మాతల నిర్దేశం కూడా!
పానకం పోస్తే తాగాలి. పాయసం పెడితే తినాలి.
పొంగలి వడ్డిస్తే మింగాలి. పచ్చడి ఇస్తే దోసిలి ఒగ్గాలి.
భిన్నత్వంలో ఏకత్వం అంటే ఇదే!
విశాల భారతి సమైక్య సారాంశం ఇదే!
కాదు కాదు మేము చెప్పిందే వినాలి.. మేము అంగీకరించిందే మీరు తినాలి అంటే అది మూర్ఖత్వమూ దౌర్జన్యమూ అవుతుంది.
ఎవరి సాంప్రదాయ పంచాంగాలు వాళ్లకు ఉన్నా
ప్రపంచం మొత్తం పాటించే కేలండర్ జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకూ ఉన్నదే!
ఆధునిక కాలంలో ఒక ఉమ్మడి గణన అవసరం!
నూతన సంవత్సరాదికి స్వాగతం పలకటం, సందడి చేసుకోవటం చాలాకాలంగా ఒక ఒరవడిగా మారిపోయింది!
దానిలోని అతినీ, వ్యాపార కుతినీ కాదని చెపితే తప్పు లేదు..
కానీ జనవరి 1 అనేది ఒక పరాయి కాలంలా, సందడి చేసేవాళ్లంతా దేశద్రోహుల్లాగా భావిస్తే తప్పు.
ప్రతి సంతోషంలోకి, సందడిలోకి దూరిపోయి పోలీసింగ్ చేయుటం కొంతమంది బీజేపీ భక్తులకు ఈ మధ్య చాలా అలవాటుగా మారిపోయింది..
ఆ అతిని ఆధునికులు ఎవరూ అనుమతించరు, అంగీకరించరు.
జనవరి 1ని ద్వేషించేవాళ్ళు ఒక పని చేయాగలరా?
ప్యాంట్లూ చొక్కాలూ వదిలేసి, పంచెలూ
పైవాటులతో తిరగగలరా?
బైకులూ కార్లూ వదిలేసి, నడకా ఎడ్ల బండీ ఆశ్రయిస్తారా?
స్టవ్లూ కుక్కర్లూ నిలిపేసి పేడ పిడకలతో గడపగలరా?
ఇంగ్లీషు వాడు కనిపెట్టేడని ఆధునిక పరికరాలన్నిటినీ వదిలేస్తారా? వదలరు.. అన్నీ కావాలి. సుత్తి కతలు చెపుతూ జనం చెవిలో మాత్రం పువ్వులు పెట్టాలి.
ఆకథలు చాలించండి. ఏది మంచో దానిని ఎక్కడ ఉన్నా స్వీకరిద్దాం. ఏది చెడ్డో అది ఇంట్లో ఉన్నా తరిమేద్దాం. ఒకప్పుడు తార్కిక విజ్ఞానం ప్రబలంగా విలసిల్లిన నేల ఇది! చాదస్తుల, మత మౌఢ్యుల ఇరుకు కరకు చర్యలతో ప్రాభవం కోల్పోయింది. మళ్ళీ అలాటి మౌఢ్యమే గీతలు గీస్తోంది. చాందస గీతాలు పాడుతోంది. పదండి పదండి గీతలను తొక్కేస్తూ.. సమైక్య బృందగానం దశదిశలా వినిపిస్తూ...
"హేపీ, న్యూ ఇయర్.. చాదస్తం నో హియర్.."
తిరుమల కొండపై రూ దొరకడం లేదా... ఇదిగోండి ఇలా చేస్తే రూమ్ గ్యారంటీ !!

.................................................

తిరుమల శ్రీవారి దర్శనం ఒకెత్తు.. అక్కడ వసతి మరో ఎత్తు... కేశఖండనం, నామకరణం, పెళ్లి తదితర ఫంక్షన్లకు వెళ్లే... ఏం చేయాలో తెలియదు, ఎక్కడ తల దాచుకునే వసతి దొరుకుతుందో తెలియదు. టీటీడీ కేటాయించే సత్రాల్లో గదుల కేటాయింపు మరో అర్థంకాని బ్రహ్మపదార్థం.. రాజకీయంగా పలుకుబడి కలిగిన వారికి, ఆర్థికంగా బలవంతులకు, సెలబ్రిటీలకు, అధికారులు, పోలీసులు, ప్రెస్... ఇలా ఎందరికో ప్రాధాన్యమిచ్చి తర్వాత చివరాఖరుకు సామాన్యులకు శ్రీవారి కరుణాకటాక్షాలు లభిస్తాయి.దీంతో వసతి దొరక్క అనేక మంది భక్తులు ఆ ఆవరణలోనే గాలికి పడుకుని ఉండే సీన్లు అనేకం... అక్కడ పలు మఠాలకు చెందిన, కులాలకు చెందిన సత్రాలున్నాయి. అవి ఆదరిస్తాయి, తలదాచుకునే చోటు చూపిస్తాయి... అయితే...? వాటిని కంటాక్ట్ చేయడం ఎలా ..? ఇదుగో మఠాలు, సత్రాలు, నంబర్లు... కాకపోతే కాస్త ముందే సంప్రదించండి... రిజర్వ్ చేసుకోండి... ఆ స్వామి కొలువైన ప్రాంగణంలో మీ కార్యక్రమాలు నిర్విఘ్నంగా నెరవేర్చుకొండి... ఇవిగో నంబర్లు, పేర్లు
మనకు తిరుమలలో వసతి దొరికే ప్రాంతాలు,

**వాటి ఫోన్ నంబర్లు**

పుష్ప మండపం - 0877-2277301
శ్రీ వల్లాభాచార్య జీ..... -0877-2277317
ఉత్తరాధి (తిరుపతి) -0877-2225187
శ్రీతిరుమల కాశి.... -0877-2277316
శ్రీ రాఘవేంద్ర స్వామి ... -0877-2277302
శ్రీ...... దివ్య సిద్ధాంత వివర్ధిని సభ : 0877-2277282.
శ్రీ కంచి కామాక్షి -0877-2277370.
శ్రీ పుష్పగిరి ....-0877-2277419
శ్రీ ఉత్తరాధి -0877-2277397
ఉడిపి.... -0877-2277305
శ్రీరంగం శ్రీమద్ ఆనందవన్ ఆశ్రమం -0877-2277826
శ్రీ తిరుపతి శ్రీమన్నారాయణ రామాంజేజీయర్ ... :0877-2277301

# శాంతి మార్గధారి క్రీస్తు



మనిషి తానెప్పుడూ సాటి మనిషి కంటే అధికుడిగా భావిస్తూ ఇతరులను చిన్న చూపు చూస్తుంటారు. అంతేకాదు చాలా సందర్భాల్లో స్వయం ప్రకటిత దేవుళ్లుగా కూడా చెలామణి అవుతుంటారు. తమకేదో అతీంద్రియ శక్తులున్నాయని ఇతరులను భ్రమపెడుతూ ఆధిక్యతను చాటుకుంటానికి తహతహ లాడుతుంటారు. వీరిని గురించి మానసిక శాస్త్రవేత్తలు ఏం చెబుతారంటే ఐడెంటిటీ క్రైసిస్ ( గుర్తింపుకోసం పాకులాడేవారు) గురైన వారని నిర్వచిస్తారు.

అయితే ఆ పరమ ప్రభువే నరావతారిగా, ఒక సేవకుడిగా కల్మషాన్ని ఎరుగని కన్యమరియ గర్భాన జన్మించాడు. ఇది ఖచ్చితంగా అత్యానందభరిత వార్తే.. ఆయన పుట్టుకనే క్రైస్తవులు క్రిస్మస్‌గా ఆచరిస్తున్నారు.

సమస్త మానవాళి రక్షణకోసం బైబిల్ పాత గ్రంధంలోని 33 భాగాలు పరమసుతమడు భూమిపై జన్మిస్తాడని వ్యాఖ్యాలు తెలిపాయి. భూమిపై అశాంతి, ఆకలి, అన్యాయం పెచ్చుమీరిన సమయంలో నిర్భాగ్యులు, నిరుపేదలు ఆ ప్రభువు రాకడ కోసం ఎంతగానో ఎదురుచూశారు. అలాంటి విపత్కర సమయంలో సమాధాన కర్తగా పుట్టిన ఆయన కొన్నివర్గాల మూర్కత్వం, అవినీతి, మతంపేరిట జరుగుతున్న మారణహోమాలపై ప్రశ్నించి, భక్తిపేరుతో జరుగుతున్న వ్యాపారాన్ని అడ్డుకున్నారు.

రాజ్యం వీరల భోజ్యం అంటూ పరాక్రమాలు, శక్తియుక్తులు యుద్ధం, జరుగుతున్న రోజుల్లో మానవ జీవన విధానం ఇది కాదని, 'ఒక్కడి కోసం అందరూ, అందరికోసం ఒక్కడూ ' అని తన జీవితం ద్వారా తెలిపారు. అందుకు ఆయన భూగోళంలోని మధ్య బిందువైన పాలస్తీనాలోని బెత్లెహేం గ్రామాన్ని తన పుట్టుకకు ఎంచుకున్నారు. అన్ని ప్రాంతాలకు ఆయన సువార్త పంపడానికి అదే మూల బిందువైంది.

మానవత్వం, సమానత్వం కోసం అహరహం కృషి చేసి శాంతి ప్రపంచానికి బాటలు పరిచాడు. ఆయన పుట్టుకపై బైబిల్‌లోనే కాకుండా వేదాలు, ఉపనిషత్తుల్లో కూడా రాయబడిందని పండితులు చెబుతున్నారు.

**ఓం కన్ని సుథాయ నమ :**
**ఓం శ్రీ ఉమాత్యాయ నమ:**
**ఓం శ్రీ పంచగాయ నమ:**
**ఓం శ్రీ మృత్యుంజయ నమ:**

కన్నియ అంటే కల్మషం లేనిది, పవిత్రమైనది అని అర్థం.. పరమ తండ్రి తనలోని భాగాన్ని కుమారుడుగా కన్యగర్భాన ఏతెంచి, ఉమాత్యాయ అంటే పవిత్రాత్మ ద్వారా జన్మించి, పంచగాయాలు పొంది,మానవాళికోసం బలియై (మృత్యుంజయ) మరణాన్ని జయించి సకల మానవాళికి శాంతి సమాధానం అనుగ్రహిస్తాడని, వేదాలు చెబుతుండగా, భవిష్య పురాణం 18 సంపుటుల్లో 9వ దైన 3వ భాగం భరతఖండంలో 2వ అధ్యాయం 3వ ప్రతిసర్గ 31-36వ వచనంలో

"ఈశు మూర్తి పరాత్పరా నిత్య శుద్ధ శివకారి,
ఈశు మెసియ ఐతిచ్యామా నమా ప్రతిష్టాత్మం"

దేవుడు పవిత్రుడు, నిత్యుడు, కరుణామయి,మన మనస్సుల్లో కొలువై ఉంటాడు అని వివరించగా,

"పురుష శుభం
బల్వాన్ రాజ గౌరంగ్ శ్వేతవస్త్ర
ఈశు పుత్ర కుమారి గర్భ సంభవం
సత్యవార్త పారాయణం" అని రుషులు కీర్తించారని రుగ్వేదం తెలుపుతోంది.

సర్వాంతర్యామి దేవుని కుమారుడుగా, కన్యక గర్భాన పుట్టి, సత్యమార్గాన పయనిస్తాడని,శ్వేత వర్ణ వస్త్రాలు ధరించి సమస్త మానవాళికి సత్యమార్గాన్ని ప్రభోధిస్తాడని దానర్థం.

దేవుడు, మతం, ప్రాంతం, ప్రార్థనలుగా మానవాళి కుంచితంగా విడిపోయి సాటిమనుషులను కష్టపెడుతూ వారి మనస్సుల్లో అశాంతి నింపుకుంటున్న తరుణంలో మతాలన్నీ మంచినే ప్రభోదిస్తాయని గుర్తించి'అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతీర్గమయా,మృత్యోర్మ అమృతంగమయా' అన్న ఆదిమ రుషుల భగవత్కీర్తనతో భరత జాతి ఏకత్వంకలిగి శాంతి సౌభాగ్యాలతో విలసిల్లేలా మన మనసులను ప్రేమతో నిండే విధంగా అనంత కరుణామయుడు ఆశీర్వదించును గాక..!

**- విజయమేరి**

# శరణార్థులను ఆదరించండి : పోప్

**వారిని ఆదరించాలని కోరిన పోప్ ఫ్రాన్సిస్**



**వాటికన్ :** ఇతర దేశాల నుండి శరణార్థులుగా వచ్చిన వారిని ఆదరించవలసిందిగా పోప్ ఫ్రాన్సిస్ తన క్రిస్మస్ సందేశంలో కోరారు. ' మన పౌరపత్రం' దేవుడి లభించింది. శరణార్థులను క్రైస్తవమతంలో అంతర్భాగంగా పరిగణించి వారిని గౌరవించాలి. వారిలో మేరి, జోసఫ్‌లను చూడాలి. విదేశాల నుండి వచ్చిన శరణార్థులను ఆహ్వానించాలేనివారికి బెత్లహామ్‌లో స్థానం ఉండదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 120 కోట్ల మంది రోమన్ క్యాథలిక్కులకు మతనాయకుడైన ఫ్రాన్సిస్ క్రిస్‌మస్ వేడుకలను నిర్వహించడం ఇది ఐదోసారి. సెయింట్ పీటర్స్ బసిలికాలో జరిగిన ఈ వేడుకలకు10 వేల మందికి పైగా హాజరయ్యారు. ఇంకా అనేక వేలమంది స్క్వేర్ వెలుపల నుండి పోప్ సందేశాన్ని విన్నారు. సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ప్రవేశించడానికి ముందుగానే విశ్వాసకులకు మెటల్ డిటెక్టర్‌ల ద్వారా తనిఖీ చేసారు. కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు చేశారు. భద్రతా ఏర్పాట్లు చేయడానికి ముందుగానే విశ్వాసకులను మెటల్ డిటెక్టర్‌ల ద్వారా తనిఖీ చేసారు. కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు చేశారు. భద్రతా ఏర్పాట్లు చేయడానికి ముందుగానే స్క్వేర్‌లో ఎవరూ లేకుండా చూశారు. సామూహిక ప్రదర్శనను ఉద్దేశించి గాస్పెల్ బైబిల్‌లో ప్రవచించిన కతను గుర్తుచేశారు. మేరీ, జీసస్‌లు నజరత్ నుంచి బెత్లహామ్‌కు ప్రయాణం చేసిన కతను ఆయన వినిపించారు. జోసఫ్, మేరీలు అనుసరించిన మార్గంలో అనేకమంది ప్రయాణిస్తున్నారని గాస్పెల్ అన్నారు. అనేక లక్షలమంది ఎటువెళ్లాలో తెలియక గందరగోళంలో ఉన్నారు. ఆవిశ్వాసం మూలంగానే ఇదంతా జరుగుతుంది. స్త్రీ పురుషులను దూరంగా ఉంచి భయవిహల్వలలును చేస్తున్నారు అని ఫ్రాన్సిస్ పేర్కొన్నారు." నూతన సామాజిక చైతన్యాన్ని అవలంబించండి. ఈ భూమిపైన ఎవరూ తమకు చోటులేదనే భావించని విధంగా ఉండాలని పోప్ ఫ్రాన్సిస్ పిలుపునిచ్చారు.

**బెత్లహాంలో :** జెరూసలేంను ఇజ్రాయిల్ రాజధానిగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించడంపై ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈ సారి బెత్లహాంలో క్రిస్మస్ వేడుకలను గొప్పగా నిర్వహించుకోవడంలేదని వార్తలు అందాయి. నేటివిటీ చర్చి వెలుపల క్రిస్మస్ వేడుకల సందర్భంగా పాలస్తీనాకు చెందిన ప్రజలు ప్రదర్శన నిర్వహించారు. అయితే ఈ సారి వేడుకలలో స్తబ్ధత నెలకొంది. బెత్లహాం మేయర్ ఆన్‌టోన్ సల్మాన్ మాట్లాడుతూ ట్రంప్ ఆగ్రహంతోనే ఈ సారి క్రిస్మస్ వేడుకలు సాదాసీదాగా జరుగుతున్నాయన్నారు. క్రీస్తు జన్మించిన ప్రాంతంగా చరిత్రకెక్కిన నెటివిటీ చర్చి ప్రాంతంలో వేడుకలలో మునుపటి సందడి కనిపించలేదు. హాజరు సంఖ్య కూడా చాలా తక్కువగా ఉంది.

# సింధు, శ్రీకాంత్‌లకు సన్మానం








**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధూ, కిడాంబి శ్రీకాంత్‌లకు న్యూఢిల్లీలోని ఏపీ భవనలో అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో నివాస ముంటున్న తెలుగువారితో శ్రీకాంత్, సింధు కొద్దిసేపు బ్యాడ్మింటన్ ఆడారు. ఢిల్లీకి రావడం తనకు చాలా ఆనందంగా ఉందని సింధు పేర్కొంది. ఇక్కడి తెలుగు ప్రజలు తనకు సన్మానం చేయడం మరువలేని విషయమని,అందరి ఆశీర్వాదాల కారణంగానే తాను ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపింది. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేసింది. మరో క్రీడాకారుడు శ్రీకాంత్ కిదాంబి మాట్లాడుతూ ఈ సన్మానం చూస్తుంటే తనకు మాటలు రావడం లేదన్నారు. అసలు ఈ సన్మానాన్ని తాను ఊహించలేదని చెప్పాడు. ఈ క్రీడలో మరింతమంది క్రీడాకారులు ముందుకు రావాలన్నారు. ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్, ఇతర అధికారులు అర్జా శ్రీకాంత్, సూర్యానారాయణ, చుట్టుపక్కల ఉన్న దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ద్వంద్వ నీతి





ఇంతకు ముందెన్నడూ లేని విధంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరిపింది. గుంటూరు లాడ్జి సెంటర్‌లోని ఏఈఎల్ ప్రాంగణంలో జరిగిన సెమిక్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచ పండుగని, రోజురోజుకూ తనకు క్రీస్తుపై నమ్మకం పెరుగుతోందని, క్రైస్తవుల్లో సేవాగుణం అధికంగా ఉంటుందని శ్లాఘించారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులను పెట్టి ప్రజలకు సేవలందించారని , తెలుగుదేశం వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆంధ్ర క్రిస్టియన్ (ఏసీ) కాలేజ్‌లో విద్యాభ్యాసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేక్ మిక్సింగ్‌తో ప్రారంభమైన ఈ వేడుకలు జనవరి 1 వరకు కొనసాగడం ఆనంద దాయకమని వివరిస్తూ,ఏసు క్రీస్తు జన్మ దినం సందర్భంగా దేవాదిదేవుడే మనిషి రూపంలో జన్మించి వారి కష్టనష్టాల్లో పాలు పంచుకోవడం అద్భుత ఘట్టమనికూడా పొగిడారు. రాజధాని నిర్మాణానికి రైతులు 35 వేల ఎకరాల తమ విలువైన పొలాలలను అప్పగించడం క్రీస్తు కృపే అన్నారు. విజయవాడ బెంజి సర్కిల్‌లో గల సెయింట్ పాల్స్ కెథడ్రల్ క్రిస్టమస్ ఆరాధ నోత్సవాల్లో పాల్గొని పాత చర్చిల మరమ్మ తులకు,నూతన ఆలయాల నిర్మాణానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. పేద క్రిస్టియన్ల పిల్లలకు చేయూత అందిస్తామని, గుంటూరులో 10 కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవన నిర్మాణం చేస్తామని హామీలిచ్చారు. ఇదే సమయంలో క్రిస్మస్ , నూతన సంవత్సరానికి ప్రత్యేక బస్సులు కూడా ప్రకటించారు.

ఇదే సమయంలో రాష్ట్రంలోని హిందూ ఆలయాల్లో జనవరి 1న ఎక్కడా పండుగ వాతా వరణం కన్పించకూడదని, విద్యుద్దీకరణ, ముగ్గులు తోరణాలు పెట్టకూడదని సనాతన హిందువులంతా ఉగాదినే కొత్త ఏడాదిగా జరుపుకోవాలని జీవోజారీ చేయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఒక పక్క క్రైస్తవ ఓటర్లకు గాలం వేస్తూనే వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారనడానికి ఈ ఆదేశాలో కొలమానాలని క్రిస్టియన్ మైనార్టీలు భావిస్తు న్నారు. చంద్రబాబు పార్టీ తెలుగుదేశానికి ఓటు వేస్తే అంతకు ముందెన్నడూ లేని విధంగా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఇలాంటి జీవోలు జారీ చేసి దేశంలోని లౌకికవాదానికి తూట్లు పొడవడం అన్యాయమని ప్రజలు గగ్గోలు పెడు తున్నారు. బీజేపీ మిత్రపక్షమైనంత మాత్రాన ఆర్ఎస్ఎస్ భావజాలానికి అనుగుణంగా రాష్ట్రంలో ఇటువంటి విపరీత పరిణామాలు జరగడంపై వామపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ చర్యను ఆయన నిలువరించ చకపోవడంతో రాష్ట్రపరిపాలనపై ఆయన పట్టు సడలుతున్నట్లుగా రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

**- ఖాన్**

## రాజీవ్‌గాంధీ
# హత్యపై వెబ్‌సీరీస్



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యపై ఒక వెబ్ సీరిస్ రూపొందించనున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో తెలుగు ప్రముఖ నటులు, బాబాయ్ అబ్బాయి వెంకటేశ్, రానాలు ముఖ్య పాత్రల్లో నటించబోతున్నట్లుగ సమాచారం. రాజీవ్ హత్య గురించి ఎల్టీటీఈ గురించి చెప్పడానికి ఎంతో సమాచారం ఉండటంతో సినిమా రూపంలో దాన్ని చెప్పలేమని, అందుకే వెబ్ సీరిస్ గా రూపొందిస్తున్నట్టుగా దీని ప్రకటించారు. ఏఎంఆర్ రమేశ్ దీనికి దర్శకత్వం వహిస్తారని, కన్నడతో పాటు తెలుగు, తమిళ, హిందీ భాషల్లో దీన్ని రూపొందించనున్నారని తెలుస్తోంది.


ఓం శ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్
కన్సల్టెన్సీ & సర్వీసెస్
ఇళ్లు, ఇళ్ల స్థలములు, సీఆర్‌డీఏ ప్లాట్లు,
పొలములు రిజిస్ట్రేషన్ చేయించబడును.
మార్టిగేజ్ బాండ్లు,అఫిడవిట్, అగ్రిమెంట్లు
నోటరీ చేయబడును. దస్తావేజు స్టాంపులు
అమ్మకంతోపాటు అన్ని రకముల
దస్తావేజులు వ్రాయబడును, మోటారు
వాహనములకు ఇన్సూరెన్స్ చేయబడును.
కంప్యూటర్ వర్క్ మా ప్రత్యేకత
అడ్రస్ : రాయపూడి మెయిన్ రోడ్
నిమ్మకాయల సెంటర్,
గోపి గోపిక రెడిమేడ్స్ ప్రక్కన
(అమరావతి),
ఫోన్ : 95024 24704 , 97052 99487







# టెట్ వాయిదా

- 3 వారాల పొడిగింపు
- ఫిబ్రవరి 5 నుంచి పరీక్షలు
- డీఎస్సీ తేదీల్లోనూ మార్పులు అనివార్యం
- ప్రకటించిన మానవ వనరులశాఖ మంత్రి గంటా



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఏపీ టెట్(ఉపాధ్యాయ అర్హత పరీక్ష)ను ప్రభుత్వం వాయిదా వేసింది. టెట్ సిలబస్‌ను నెలరోజుల్లో చదవడం అసంభవమంటూ పలువురు అభ్యర్థులు మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకు విన్నవించిన విషయం విదితమే. దీనిపై ఆయన పరిశీలించి మూడు వారాల స్వల్ప గడువుతో పరీక్షా తేదీలను పొడిగించారు. ముందస్తు షెడ్యూలు ప్రకారం... జనవరి 17 నుంచి 27 వరకూ నిర్వహించాలని షెడ్యులు విధించారు. ఏపరీక్షకైనా నోటిఫికేషన్ విడుదలయ్యాక దాదాపు 45 రోజుల వ్యవధి ఉండాలి. టెట్‌కు కేవలం నెలరోజులే ఉంది. టెట్‌లో 7 నుంచి 9 సబ్జెక్టులను అభ్యర్థులు సమగ్రంగా అధ్యయనం చేసి పోటీపడాలి. నెల రోజుల వ్యవధిలో అభ్యర్థులు సన్నద్ధమవ్వడం అసాధ్యమని పలువురు ఎమ్మెల్సీ అభ్యర్థులు మంత్రి, ఉన్నతాధికారులు దృష్టికి ఇటీవల తీసుకెళ్లారు. దీంతో ఫిబ్రవరి 5 నుంచి 15 వరకూ టెట్ పరీక్షలను నిర్వహిస్తామని మంత్రి గంటా ప్రకటించారు. మంత్రి ప్రకటనపై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెట్ పరీక్షల పొడిగింపుతో పరీక్ష ఫీజు, ఆన్‌లైన్లో దరఖాస్తుల ప్రక్రియల తేదీలకూ గడువు పెంచే అవకాశముంది. ముందుస్తు షెడ్యూలు ఆధారంగా ఈ నెలాఖరు వరకూ టెట్ పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు ఉంది. ఫీజు చెల్లించిన వారంతా జనవరి 1లోగా ఆన్‌లైనోట్ల దరఖాస్తుల్ని పొందుపర్చాలి. అటు టెట్ వాయిదా ప్రభావమూ డీఎస్సీపైనా ఉంటుంది. మార్చి 23 నుంచి డీఎస్సీ పరీక్షల షెడ్యూలును ప్రభుత్వం ప్రకటించింది. టెట్ పరీక్షల వాయిదాతో డీఎస్సీ తేదీలూ ముందుకెళ్లనున్నాయి. టెట్ అర్హత సాధించిన వారే డీఎస్సీకి దరఖాస్తు చేసేందుకు అర్హులు.దీంతో ఈ పరీక్షలో అర్హత సాధించడం ఉపాధ్యాయ శిక్షణార్థులందరికీ అనివార్యమైంది. టెట్ నోటిఫికేషన్ అనంతరం వివిధ కోచింగ్ సంస్థలలో చేరి శిక్షణ పొందుతున్నారు. 150 మార్కుల వెయిటేజీ ఇస్తారు. అభ్యర్థులు సాధించిన మార్కులు వెయిటేజీ ఇస్తారు. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా వెయిటేజీని పొందుపరుస్తారు.. ఆ తర్వాత డీఎస్సీలో భాగంగా నిర్వహించబోయే టీఆర్టీ(టీచర్ రిక్రూట్‌మెంటు) పరీక్షను 80 మార్కులకు నిర్వహిస్తారు. టెట్ వెయిటేజీ+డీఎస్సీలో వచ్చిన మార్కులు, కేటగిరీల ఆధారంగా ఉపాధ్యాయ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు. దేశ వాప్తంగా విద్యాహక్కు చట్టంలో భాగంగా 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా టెట్‌ను నిర్వహించింది.

**టెట్ రద్దు వందతులు నమ్మొద్దు : మంత్రి గంటా**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)ను రద్దు చేస్తారంటూ వస్తున్న వందతుల్ని ఎవరూ నమ్మొద్దని మంత్రి గంటా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. డీఎస్సీనీ ఆన్‌లైన్లో నిర్వహించే ఆలోచనలో ఉన్నామని వారు చెప్పారు.











# నేరగాళ్ల ఆటలు కట్టిద్దాం

**రాజధాని ప్రతినిధి తుళ్ళూరు :** ఫ్యాక్షనిస్టులు దొంగలు రౌడీలు ఉండాల్సిన స్థలం ఆంధ్రప్రదేశ్ కాదని నేరాల అదుపులో ప్రభుత్వం గట్టిగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలో తుళ్ళూరులో రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్ భవన సముదాయ నిర్మాణానికి భూమిపూజ చేశారు .దీనిని రూ. 254కోట్లు వ్యయంతో నిర్మించనున్నారు ఈల్యాబ్ ప్రపంచానికే తలమానికంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు పోలీసు స్టేషనలో ఎన్ని కేసులు నమోదు చేశామన్నది కాకుండా నేరాలను అదుపు చేసేందుకు చేపట్టే చర్యలు ఎలా ఉండాలో గ్రహించాలని పోలీసు ఉన్నతాదికారులకు ఉద్భోదించారు. న్యాయస్థానాల్లో తేలికగా తప్పించుకోవచ్చనే బావనతో నేరస్థులు ఆలోచిస్తున్నారని వారి ఆటలు కట్టించాలంటే పోలీసులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తలపెట్టిన ల్యాబ్‌లో ఉన్నతమైన సాంకేతికను అభివృద్ది చేయాలన్నారు సాంకేతికత ఎప్పుడైతే అభివృద్దిచెందుతుందో అప్పుడే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు.
















Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com